ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 కుమరం భీం

ఆదివారం 20 ఆగస్టు 2017

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే



విద్యార్థి మల్లేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్ చంపాలాల్

- కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థికి ఘన స్వాగతం
- సన్మానించిన కలెక్టర్, ఎమ్మెల్యే
- విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

7లో - ఆసిఫాబాద్ రూరల్

మద్యం.. చోద్యం..

- ఊరూరా పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు
- లక్ష్యాల పేరిట నిబంధనలకు తిలోదకాలు
- యథేచ్ఛగా సరిహద్దులు దాటుతున్న మద్యం
- కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రంగా అక్రమ దందా

జిల్లాల్లో మద్యం అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. జిల్లాలో 26 మద్యం దుకాణాలు ఉండగా, ఒక్కో మద్యం షాపు పరిధిలో 30 నుంచి 40 వరకు బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. జిల్లాలో ప్రతినెలా రూ.13-14 కోట్ల మేర మద్యం అమ్ముడవుతోంది. ఇందులో సగం కల్తీ అవుతుండగా, మిగతా సగం మహారాష్ట్రకు తరలుతోంది. మహారాష్ట్రలో మద్య నిషేధం.. జిల్లాలోని కొందరు ఎక్సైజ్ అధికారులు, వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. సరిహద్దున ఉన్న గ్రామాల్లో మద్యాన్ని అక్రమంగా నిల్వ చేసి అక్కడి నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రంగా ఈ దందా కొనసాగుతోందని సమాచారం. ఎక్సైజ్, పోలీసు అధికారులు షరా'మామూలు'గా వ్యవహరిస్తున్నారని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు.

9లో
(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)



ప్రాణహిత మీదుగా నాటు పడవలో మహారాష్ట్రకు తరలిస్తున్న మద్యం(ఫైల్)





చింతలమానెపల్లిలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డ మద్యం బాటిళ్లు(ఫైల్)



వీడని చిక్కుముడి

- ఎస్పీఎం 'ఆస్తిపన్ను' రూ.9 కోట్లు
- మిల్లు ఆస్తులన్నీ ఐడీబీఐ చెంత
- ఆస్తిపన్ను వసూలుకు ఆటంకం
- న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు మున్సిపల్ అధికారుల ఏర్పాట్లు

6లో - కాగజ్‌నగర్

ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని

ర్యాలీ, ధర్నా

- జాయింట్ కలెక్టర్‌కు వినతి

6లో
- ఆసిఫాబాద్ రూరల్

కొత్త జిల్లాల ప్రకారమే

డీఎస్సీని నిర్వహించాలని ఆందోళన



ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి
- అభ్యర్థులకు కాంగ్రెస్ నాయకుల మద్దతు

6లో
- ఆసిఫాబాద్ రూరల్

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ చంపాలాల్

9లో
- ఆసిఫాబాద్ రూరల్

ఆసిఫాబాద్‌లో కురుస్తున్న వర్షం



జిల్లాలో ఓ మోస్తరు వర్షం

9లో - ఆసిఫాబాద్‌రూరల్

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

జాతీయ సార్వత్రిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- పురుషోత్తం నాయక్, మంచిర్యాల జిల్లా సాక్షరభారత్ ఇన్‌చార్జి



శ్రీరాంపూర్ : ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా చదవడం, రాయడం నేర్చుకున్న వారికి ఆదివారం జాతీయ సార్వత్రిక పరీక్ష (ఎన్ఐఓఎస్) నిర్వహించనున్నామని మంచిర్యాల జిల్లా సాక్షరభారత్ ఇన్‌చార్జి పురుషోత్తంనాయక్ పేర్కొన్నారు. ఈ పరీక్షకు 50వేల మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. జాతీయ సార్వత్రిక పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంచిర్యాల జిల్లా సాక్షరభారత్ ఇన్‌చార్జి పురుషోత్తంనాయక్ పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్షలకు ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారు?
అధికారి : జిల్లాలోని 18మండలాల్లో 220 గ్రామ పంచాయతీల్లో 420 కేంద్రాలను ఏర్పాటు చేశాం. పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.
ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్షకు అర్హతలేమిటి?
అధికారి : ఐకేపీ చదువు, ఉపాధి చదువు, అంగన్‌వాడీ, సాక్షరభారత్, అమ్మనాన్నలకు చదువు కార్యక్రమాల ద్వారా చదువు నేర్చుకున్న నూతన అక్షరాస్యులు ఈ పరీక్షలో పాల్గొనవచ్చు. చదువు మధ్యలో మానేసిన వారు హాజరు కావచ్చు. గత ఎన్ఐఓఎస్ పరీక్షల్లో సీ గ్రేడ్ సాధించిన వారు ఈ పరీక్ష రాయవచ్చు. ఈ పరీక్షల్లో పాసైన వారిని అక్షరాస్యులుగా గుర్తించి సర్టిఫికెట్ అందజేస్తారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం లోగా తీరిక సమయంలో మూడు గంటల పాటు పరీక్షకు హాజరు కావచ్చు.
ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్ష విధానం ఎలా ఉంటుంది?
అధికారి : ఎన్ఐఓఎస్ పరీక్ష చాలా సులువైంది. రాయడం, చదవడం, చిన్నచిన్న లెక్కలు చేయడంలో కొన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఈ పరీక్షలో ఫెయిల్ కావడం ఉండదు. పరీక్షలో వచ్చిన మార్కులను బట్టి ఏ, బీ, సీ గ్రేడ్‌కు చెందిన వారుగా నిర్ణయిస్తారు. పరీక్ష రాసిన వారందరికి సర్టిఫికెట్ ఇస్తారు. ఆ సర్టిఫికెట్‌లో వచ్చిన గ్రేడ్ రాస్తారు. ఏ అంటే ఉత్తమం, బీ గ్రేడ్ సంతృప్తికరం, సీ గ్రేడ్ వస్తే మళ్ళీ ప్రయత్నించండి అని అర్థం. సీ గ్రేడ్ వచ్చిన వారు మళ్లీ పరీక్షకు హాజరై ఉత్తమ గ్రేడ్‌లు తెచ్చుకునేందుకు ప్రయత్నించవచ్చు.
ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్షకు ఎంత మంది హాజరవుతున్నారు?
అధికారి : మంచిర్యాల జిల్లాలోని 14మండలాల్లో 50 వేల మంది నూతన అక్షరాస్యులు గతంలో సీగ్రేడ్ వచ్చిన వారిని ఈ పరీక్ష రాయించేందుకు కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ నిర్ణయించారు. జన్నారం మండలంలో 4522 మంది, దండేపల్లిలో 4800, లక్షెట్టిపేటలో 4047, మంచిర్యాల మండలంలో 3809, జైపూర్‌లో 5424, చెన్నూర్‌లో 4047, కోటపల్లిలో 4847, వేమనపల్లి 2619, నెన్నెల 3256, బెల్లంపల్లిలో 2680, కాసిపేటలో 2570, మందమర్రిలో 1904, తాండూర్‌లో 1666, భీమినిలో 3809మందిని లక్ష్యంగా పెట్టుకుని పరీక్షలు నిర్వహించనున్నాం.
ఆంధ్రజ్యోతి : పై చదువుల కోసం ఎన్ఐఓఎస్ సర్టిఫికెట్లు చెల్లుతాయా?
అధికారి : ఎన్ఐఓఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారి సర్టిఫికెట్లు పై చదువులు చదివేందుకు ఉపయోగపడతాయి. ఓపెన్ 10 తరగతి పరీక్ష రాసే అవకాశం ఉంది.

కాడెద్దుల పండుగ..

● అన్నదాతతో పెనవేసుకున్న బంధం ● పల్లెపల్లెలో పండుగ వాతావరణం ● రేపు పొలాల అమావాస్య

నస్పూర్ : రైతన్నల జీవితమంతా ప్రకృతితోనే పెనవేసుకుని ఉంటుంది. ప్రకృతితో పాటు పశుపక్ష్యాదులపై ఆధారపడి సాగులో సాయపడిన వాటన్నింటిపై ప్రేమ పెంచుకుంటాడు. పంటల సాగులో సాయం చేసినవారిని దేవుడిగా పూజించడం అన్నదాత అనురాగానికి నిదర్శనం. అందుకే నేల తల్లిని భూమాతగా, వర్షాన్ని వరుణదేవుడిగా కొలుస్తాడు. పంచ భూతాలతో పాటు పంటల సాగులో నిరంతరం తోడుగా నిలిచిన కాడెద్దులను నందీశ్వరులుగా భావించి పూజలు చేయడం రైతన్నల ప్రత్యేకత. పల్లెసీమల అస్థిత్వాన్ని, సంస్కృతీసంప్రదాయాలను కాపాడి భావితరాలకు విడమరిచి చెప్పే పద్ధతిని ఎల్లప్పుడు రైతన్న పాటిస్తూ వస్తున్నాడు. ఆరుగాలం శ్రమించే రైతన్నకు బాసటగా నిలిచే ఎద్దుల జతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రావణ మాసంలో చివరి పండుగ పొలాల అమావాస్యను ప్రజలు ఈనెల 21న కోలాహలంగా జరుపుకోనున్నారు. దీనిని శ్రావణ మాసంలో బహుళ పక్ష అమావాస్య నాడు ఆచరిస్తారు. పాడిపశువులను అందంగా అలంకరించి పూజలు చేయడం, గ్రామాల్లో ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించడం, గ్రామంలో ఉరేగింపులు నిర్వహించడంతో ఎద్దుల పండుగను ఘనంగా నిర్వహిస్తారు.



ఎద్దులను అందంగా ముస్తాబు చేస్తున్న రైతులు (ఫైల్)

● బసవన్నల అలంకారం..

పండుగ రోజుల్లో బసవన్నలను రంగురంగుల అలంకరణతో ముస్తాబు చేస్తారు. ఈ విధంగా పశువులతో తమకున్న అనుబంధాన్ని రైతులు చాటుకుంటారు. తెలంగాణ పల్లెపల్లెనా వేడుకగా సాగే పొలాల అమావాస్యను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. తెల్లవారుజామున ఇంటి గుమ్మలకు మామిడి తోరణాలు కట్టి, ఎద్దులు, పశువులకు స్నానం చేయించి పూజ విధానాన్ని మొదలుపెడతారు. పూజలో పుల్లగంద(కంద)ను వినియోగిస్తారు. పుల్లగంద మాదిరిగా తమ వ్యవసాయం, సంతతి వృద్ధి చెందాలని ప్రత్యేక పూజల్లో వేడుకుంటారు. అమావాస్యకు ముందురోజున ఎడ్ల జతలను పసుపు, కుంకుమలతో అలంకరించి మంగళహారతులతో పూజలు చేయడం, మరుసటి రోజున మట్టితో ఎద్దులను తయారుచేసి పూజలు చేస్తారు. అలంకరించిన



పూజకు ఉపయోగించే (పుల్లగంద) కంద మొక్క

ఎద్దులను గ్రామాల్లోని హనుమాన్ దేవాలయం వద్ద తీసుకెళ్ళి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించడం, వెంట తెచ్చిన పిండివంటలు, నైవేద్యాన్ని ఎద్దులకు పెడుతారు. ఎద్దులను అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. పండుగ రోజున ఎద్దులకు పూజలు చేస్తే పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయని రైతుల నమ్మకం. వ్యవసాయానికి ఆయువుపట్టుగా నిలిచే ఎద్దులు తమకు కష్టనష్టాల్లో తోడునీడగా ఉంటాయని అన్నదాతలు ఈ పండగ రోజున పూజలు చేస్తారు. కొందరు రైతులు పండుగ రోజు ఉపవాస దీక్షను పాటిస్తారు.

● పొలాల అమావాస్య విశిష్టత..

శ్రావణ మాసంలో చివరి పండుగ పొలాల అమావాస్య, ఈనెల 21న సోమవారం రోజున జరిగే పొలాల అమావాస్యకు విశేష ప్రాధాన్యం ఉంది. వ్రతాల మాసంగా ప్రసిద్ధి చెందిన శ్రావణ మాసంలో పాటించే వ్రతాల్లో 'పొలాల అమావాస్య వ్రతం' ఒకటి. ఈ వ్రతాన్ని ఆచరించడం వలన పిల్లలకు 'అపమృత్యుభయం' తొలగిపోయి ఆయు రార్యోగాలతో వర్ధిల్లుతారని విశ్వాసం.

పార్వతీదేవి అష్టోత్తరం చదవాలి..

- కుమారయ్య, పూజారి, మంచిర్యాల



ఆనవాయితీ ప్రకారం పూజా విధానంలో పార్వతీదేవి అష్టోత్తరం చదువుతుండాలి. పూజ ముగిసిన తర్వాత మహిళలు పసుపు పూసిన దారానికి పసుపుకొమ్ము కట్టి తయారుచేసిన తోరణాన్ని తీసుకుని పోలేరమ్మకు సమర్పించి, మిగిలిన తోరణాలను పిల్లల మెడలో వేయాలి. పెరుగన్నం నైవేద్యంగా సమర్పించి దానినే ప్రసాదం స్వీకరించి వ్రతాన్ని ముగించాలి.

భక్తిశ్రద్ధలతో పండుగ..

- వంశీకృష్ణ శర్మ, పూజారి, నస్పూర్ కాలనీ



పోలేరమ్మ గ్రామదేవత. ప్రతి గ్రామం, పట్టణాల పొలిమేరల్లో పోలేరమ్మ ఆలయాలు ఉండడం, మరికొన్ని ప్రాంతాల్లో బహిరంగంగా కొలువుదీరి పూజలందుకుంటోంది. సంతానం లేని వారికి పోలేరమ్మ సంతానాన్ని ప్రసాదిస్తుంది. సంతానం కలిగిన వారిని చల్లగా చూస్తుందని విశ్వాసం. అలాంటి పోలేరమ్మ దేవతను ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించాలి.

గృహాల్లో నిత్య పూజలు చేయడం శ్రేష్ఠం

ఆధ్యాత్మికం

గూడెం (దండేపల్లి) : నివాసం ఉంటున్న గృహాల్లో నిత్యం పూజలు చేయడం శ్రేష్ఠం. మనం ఏర్పాటు చేసుకున్న దేవతమూర్తులకు, చిత్రపటాలకు రోజు పూజ చేయడం శుభప్రదం. యజమాని అందుబాటులో లేక పోతే యజమానురాలు , ఆతర్వాత వారు చేయవచ్చు. దేవతామూర్తులకు నిత్యం అభిషేకం, అర్చన నిర్వహించాలి. ఒక శివలింగానికి తప్ప మిగతా మూర్తులకు వస్త్రాలు కట్టాలి. మన వంశానికి , ఇంటికి ఉండే కులదేవతలను ఆరాధించాలి. అభిషేకం, అర్చనలు, స్తోత్రధ్యానాదులతో పూజిస్తే మన ఆత్మ శక్తివంతం అవుతుంది. పూజ అనంతరం తప్పని సరిగా కొబ్బరికాయ, ఎదైనా పండు, బెల్లం, ఖండ చక్కర, పంచదార, ఈ ఐదింటిలో ఏదో ఒకటి దేవతమూర్తులకు నైవేద్యంగా సమర్పించాలి.

● నిత్య పూజతో సకల శుభాలు...

- సంతోష్‌కుమార్‌శర్మ, పురోతులు, ద్వారక

నిత్య పూజలతో సకల శుభాలు కలుగుతాయి. బ్రాహ్మణుడైతే విధిగా సంధ్యావందనం చేయాలి. ఇంట్లో దోషాలు పోవాలంటే మొ దలు మన మనస్సులో దోషాలను తొలగించుకోవాలి. నోటితో ఎప్పుడు అశుభం పలుకరాదు. అలాగే వివిధ పూజలతో పాటు దేవీభాగవతంలోని 12వ స్కందమైన మణిద్వీప వర్ణనను పారాయణం చే యాలి. అర్చకులు, పురోహితులు సూచించిన ప్రకారం ఆయా సందర్భాల్లో జప హోమ తర్పణాదులు, అభిషేక పూజలు చేపట్టాలి. ఎక్కడ ఉన్నా ఉపదేశిత మంత్ర, పారాయణాదులను మరువరాదు.



Employee Voice

పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి

- బోనగిరి పద్మ, రెండో ఏఎన్ఎం, పీహెచ్‌సీ కుందారం



ఉద్యోగి వాయిస్

మంచిర్యాల టౌన్ : జిల్లాలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలకు పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి. రూ. 12,650లతో కుటుంబం గడవలేని పరిస్థితులు నెలకొన్నాయి. రెగ్యులర్ ఏఎన్ఎంలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా సరియైనవేతనాలు చెల్లించడం లేదు. జిల్లాలో రెండో ఏఎన్ఎంలకు యూనిఫాంలు కూడా లేవు. మెటర్నిటీ సెలవుల మంజూరు లేదు. నెలలో ఒకే ఒక్క సెలవు ఇస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం లేక జిల్లాలోని 200 మంది ఏఎన్ఎంలు ఆందోళన చెందుతున్నారు. 10 సంవత్సరాలుగా పనిచేస్తున్నా మా సమస్యలు పరిష్కరించడంలేదు. కనీసం టీఏ, డీఏలతోపాటు ఎలాంటి అలవెన్సులు మాకు అందవు. నెలసరి వేతనం కూడా సక్రమంగా రాక ఇబ్బందులు పడుతున్నాం. ఐదారు నెలలకోసారి వేతనాలు విడుదల చేస్తున్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ ఇచ్చేందుకు సొంత ఖర్చుతో గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. సమస్యలపై జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి విన్నవించినా ఫలితంలేదు. ప్రభుత్వం తక్షణమే మా సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతాం.

అటవీశాఖ అధికారులపై జేసీకి ఫిర్యాదు


ధ్వంసం చేసిన పత్తి మొక్కలతో కలెక్టరేట్‌కు వచ్చిన మహిళలు

ఆసిఫాబాద్ రూరల్: చింతలమానెపల్లి మండల అటవీశాఖ అధికారులపై పలువురు రైతులు జాయింట్‌కలెక్టర్ అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కొన్ని సంవత్సరాలు తాము సాగు చేసుకుంటున్న భూములు ప్రభుత్వానివని పేర్కొంటు కొంత మంది అటవీ అధికారులు శుక్రవారం సాయంత్రం తాము సాగు చేసుకుంటున్న పత్తి పంటను ధ్వంసం చేశారని మహిళా రైతులు వాపోయారు. ఈ సందర్భంగా తమ వెంట తీసుకువచ్చిన ధ్వంసమైన పత్తి మొక్కలను జేసీకి చూపించారు. ఈ సందర్భంగా బాధితురాలు జరుపుల సుంగుబాయి మాట్లాడుతూ తాము సాగు చేసుకుంట్ను భూమి ప్రభుత్వానిదని చెబుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పింది. తనతో పాటు చుట్టు పక్కల రైతులను సైతం ఇదే విధంగా వేధిస్తున్నారని వాపోయింది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పత్తి చేను ధ్వంసం చేసిన అటవీ శాఖాధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

చర్యలు తీసుకోవాలి..

చింతలమానెపల్లి: మండలంలోని లంబాడీహెట్టి గ్రామానికి చెందిన రెండు ఎకరాల పంటను అటవీ అధికారులు ఎలాంటి సమాచారం అందించకుండానే శుక్రవారం రాత్రి ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసు కోవాలని జర్పుల సుంగుబాయి అనే మహిళ రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బాధితురాలు సుంగుబాయి మాట్లా డుతూ లంబాడీహెట్టిలోని సర్వే నంబరు 91/635లో ఉన్న నాలుగు ఎకరాల సొంత భూమిలో పత్తి సాగు చేస్తున్నామని చెప్పింది. కాగా తమకు ఎలాంటి సమాచారం అందించకుండా రవీంద్రనగర్ బీట్ అధికారులు ప్రభాకర్, సుధాకర్, అటవీ శాఖ సిబ్బంది తమ భూమి అటవీ పరిధిలోకి వస్తుందని, రెండు ఎకరాల మేర పంటను ధ్వంసం చేశారని వాపోయింది. తన భర్త మృతి చెందాడని, ఈ భూమి ఆధారంగానే బతుకుతున్నానని ఆవేదన చెందింది. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు ఆమె విజ్ఞప్తి చేసింది.

ఎలుగుబంటి దాడిలో రైతుకు గాయాలు

బెజ్జూరు : పంట చేనులో పని చేస్తుండగా ఓ రైతుపై ఎలుగుంటి బంటి దాడి చేసి గాయ పర్చిన సంఘటన మండలంలోని కొత్తగూడ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన విజయ అనే రైతు శనివారం అటవీ ప్రాంత సమీపంలో గల పంట పొలంలో పని చేస్తుండగా పొదళ్ల నుంచి ఒక్క సారిగా ఎలుగుబంటి వచ్చి దాడికి పాల్పడింది.. దీంతో విజయ్ కేకలు వేయడంతో చుట్టు పక్కల పని చేస్తున్న రైతులు పరుగెత్తుకు రావడంతో ఎలుగుబంటి పారిపోయింది. సంఘటన స్థలాన్ని బీట్ అధికారులు వందన, లక్ష్మి పరిశీలించారు. విజయ్‌ని చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్‌కు తరలించారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

భీమారం: మండలం లోని పోలంపల్లి చెరువు వద్ద మేతకు వెళ్లిన కాడెద్దు విద్యుత్ వైర్‌కు తాకి షాక్‌కు గురై మృతి చెందింది. మామిళ్లగూడానికి చెందిన అంగడి పోశం తన పొలం వద్దకు ఎండ్ల బండితో వెళ్లాడు. నారుకు నీరుపెట్టి ఎడ్లను మేతకు వదిలాడు. సమీపంలోని వాగులో అప్పటికే తెగిపడిన విద్యుత్ వై రుకు ఎద్దు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ లైన్‌ను తొలగించాలని పలు మార్లు విద్యుత్‌శాఖ వారికి విన్నవించినా పట్టించు కోవడం లేదని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఎద్దు మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు.


మృతి చెందిన ఎద్దు

కైరిగాం వాసికి మీనాక్షీ సుందరం మెమోరియల్ అవార్డు


అవార్డును స్వీకరిస్తున్న డాక్టర్ శంకర్‌రావు

రెబ్బెన: మండలంలోని కైరిగాం గ్రామానికి చెందిన డాక్టర్ శంకర్‌రావుకు జాతీయ గణిత శాస్త్ర విభాగంలో మీనాక్షీ సుందరం మెమోరియల్ అవార్డు దక్కింది. కాకతీయ యూనివర్శిటీలోని దళిత విభాగంలో మూడు రోజులుగా జరిగిన 26వ జాతీయ ఏపీ మ్యాథమాటిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత శాస్త్రం లో వస్తున్న మార్పులు అనే అంశంపై జరిగిన జాతీయ కాంగ్రెస్ సదస్సులో శంకర్‌కు ఈ అవార్డును ప్రకటించారు. అవార్డు రావడంపై స్థానికులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

'జంతర్‌మంతర్ ధర్నాను విజయవంతం చేయాలి'

మంచిర్యాల క్రైం : ఇందిరా పార్క్ ధర్నా చౌక్ పరిరక్షణకు సోమవారం జంతర్‌మంతర్ వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కలవేణ శంకర్ పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ పరిరక్షణ కమిటీ నేతృత్వంలో తెలంగాణలో సాగుతున్న నియంత పాలనపై, ఇందిరా పార్క్ ధర్నా చౌక్ పునరుద్ధరణకు ధర్నాతో పాటు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినతి పత్రం అందజేయనున్నామని చెప్పారు. ఈ ధర్నా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, కో కన్వీనర్ విశ్వేశ్వర్‌రావు నాయకత్వంలో చేపడుతున్నామని తెలిపారు. ధర్నాకు టీడీపీ, కాంగ్రెస్ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు పూర్తి మద్దతును తెలుపు తున్నాయన్నారు. ఇప్పటికైనా టీఆర్‌ఎస్ ప్రభుత్వం రాజరిక పరిపాలనను మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కలవేణ శ్యాం, జోగుల మల్లయ్య, కుర్ర అంజి, శ్రీనివాస్, లింగం రవి, రాజగిరి రాజు, చాడ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శంకర్

ఎస్‌బీఐ చెస్ట్ తరలింపును విరమించుకోవాలని

కలెక్టర్‌కు వ్యాపారుల వినతి

ఆసిఫాబాద్: కుమరం భీం జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెస్ట్ (స్ట్రాంగ్ రూం)ను కాగజ్‌నగర్ బ్యాంకులో విలీనం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని స్థానిక వ్యాపారులు, ఖాతాదారులు శనివారం కలెక్టర్ చంపాలాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్, జిన్నింగ్ మిల్లు యజమానులు తాటిపల్లి అశోక్, రఫీక్ జివానీ, ప్రవీణ్ లోడా, వ్యాపారులు గౌతమ్ చంద్ లోడా, తాటిపల్లి దిలీప్, రూపేష్ తదితరులు కలెక్టర్‌ను కలిసి చెస్ట్ తరలింపు వల్ల ఏర్పడే ఇబ్బందులను వివరించారు. ఆసిఫాబాద్ పరిసరాల్లోని పలు బ్యాంకులకు ఈ చెస్ట్ ఆధారమని తెలిపారు. అలాగే ఇటీవల జిల్లాగా ఏర్పడ్డ ఆసిఫాబాద్ ప్రాం తంలో ప్రధాన పంట పత్తి అని తెలిపారు. ప్రతి సీజన్‌లో వందల కోట్ల లావాదేవీలు జరుగుతాయన్నారు. నెల మొదటి వారంలో ఉద్యోగుల వేతనాలు సైతం పెద్ద మొత్తంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాంటి జిల్లా కేంద్రానికి అనునిత్యం మరో బ్యాంకు నుంచి డబ్బులు తీసుకోవాల్సిన రావడం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎస్‌బీఐ చెస్ట్ మరో చోటికి తరలి పోకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చంపాలాల్ అక్కడే ఉన్న లీడ్ బ్యాంకు మేనేజర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు. జిల్లా కేంద్రం నుంచి చెస్ట్ తరలి పోకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వ్యాపారులు

ఉత్తమ అధికారులకు సన్మానం

బెజ్జూరు : పెంచికలపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఆర్ఐ హరిదాస్, లైన్‌మెన్ ఛత్రపతికి ఇటీవల ఉత్తమ అధికారులుగా అవార్డులు రావడంతో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో పెంచికలపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్కపల్లి సర్పంచు పరమేశ్వర్ మాట్లాడుతూ మండలంలో ఉత్తమ సేవలందించి ప్రజలతో మమేకమై పని చేస్తున్న అధికారులకు మరిన్ని ఉత్తమ అవార్డులు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాజీద్, టీఆర్ఎస్ నాయకులు నగునూరి శ్రీనివాస్, బిట్టి శ్రీనివాస్, పాత్రికేయులు సంజీవ్, ప్రసాద్, కమలాకర్, రాజేష్, ఇస్తారి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యవర్గం

బెజ్జూరు : మండలంలోని సోమిని ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొండ్ర బ్రహ్మయ్య తెలిపారు. గ్రామ అధ్యక్షుడు శ్యాంరావు, ఉపాధ్యక్షులుగా రాజయ్య, వెంకటేష్, కోశాధికారులుగా శంకర్, శ్యాంరావు, కార్యదర్శిగా రాములు, ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, ప్రచార కార్యదర్శిగా వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు.

'ప్రజా సమస్యలపై పట్టింపు కరువు'

బెజ్జూరు : టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై పట్టింపు కరువైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి టాకూర్ విజయ్‌సింగ్, తాలూకా కన్వీనర్ కొంగ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను ప్రజలకు వివరించకుండా తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. రోడ్లు, గ్రామ పంచాయతీలకు మిషన్ భగీరథ పథకానికి కేంద్రం నుంచి నిధులు మంజరవుతున్నా ముఖ్యమంత్రి సొంతంగా ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించుకోవడం సరికాదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి మూడేళ్లు గడుస్తున్నా డబుల్ బెడ్ రూం, ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి ఇప్పటికీ జాడ లేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పాలన ఎలా ఉందో, తెలంగాణ పాలన ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచి గ్రామ గ్రామాన బీజేపీని పటిష్ఠం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తయ్య, బెజ్జూరు, చింతలమానెపల్లి అధ్యక్షుడు రాజలింగు, దిలీప్, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వారసంతలో పొలాల అమావాస్య సందడి



గ్రామస్థులతో రద్దీగా ఉన్న సిర్పూర్(టి) వారసంత

సిర్పూర్(టి): మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన వారసంత పొలాల అమావాస్య పండుగ సందర్భంగా సందడిగా మారింది. పండగ కోసం వారసంతలో నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయడానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తరలి రావడంతో రద్దీగా మారింది. మధ్యాహ్న సమయంలో వర్షం కురిసినప్పటికీ ప్రజలు నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. అదే విధంగా మండల కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు రావడంతో బస్సుల్లో రద్దీ నెలకొంది.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

చింతలమానెపల్లి : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్య లభిస్తుందని పతంజలి యోగ్ పీఠ్ యోగా గురువురు వినోద్‌గౌడ్ అన్నారు. శనివారం రుద్రాపూర్ గ్రామంలో గ్రామస్థులకు అయిదు రోజుల పాటు యోగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. యోగా వల్ల చేకూరు ప్రయోజనాలను వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

కాగజ్‌నగర్: పట్టణంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం వీడియో, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మీజిల్స్, రుబెల్లా టీకా విధిగా వేయించాలి

● వైద్య సిబ్బంది పిలుపు

కాగజ్‌నగర్ టౌన్: చిన్నారులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు మీజల్స్, రుబెల్లా టీకాలను విధిగా వేయించాలని వైద్య సిబ్బంది సూచించారు. శనివారం స్థానికంగా పలు ప్రయివేటు పాఠశాలల్లో మీజిల్స్, రుబెల్లా టీకా వేశారు. తట్టుతో పాటు ఇతర వ్యాధులు రాకుండా ఉండేందుకు టీకా ఎంతగానో దోహద పడుతుందని సిబ్బంది చెప్పారు. ఈ విషయంలో తల్లిదండ్రులు విధిగా పిల్లలకు వేయించాలన్నారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, అంగన్వాడీలు మీనా, వైద్య సిబ్బంది పద్మ, కమల, పార్వతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● చింతలమానెపల్లిలో...

చింతలమానెపల్లి : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అం గన్‌వాడీ పాఠశాలలో శనివారం 831 మంది పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకా వేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ ఇందిరా గాంధీ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు రోజ, పార్వతి, జ్యోతి, మీన, అంగన్‌వాడీ కార్యకర్తల శ్రీలత, ఆశా వర్కర్లు, ప్రధానోపాధ్యాయుడు దేవాజీ తదితరుల ఉన్నారు.

● దహెగాంలో...

దహెగాం : మండలంలోని హత్తిని, పీపీరావు కాలని, కల్వాడ, ని





కాగజ్‌నగర్‌లో టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

చింతలమానెపల్లిలో...

లిగాం, ఐతపల్లి, బోత్తపల్లి, మాడవెల్లి తదితర గ్రామాల్లో చిన్నారులకు రుబెల్లా టీకాలు వేశారు. శనివారం 486 మందికి టీకాలు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. శిబిరాల్లో హెచ్‌వీ, ఏఎన్ఎంలు హేమలత, సంతోషమ్మ, విజిత, అనిత, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం అభినందనీయం : మాజీ ఎమ్మెల్యే సమ్మయ్య

సిర్పూర్(టి): రక్తదానం చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సిర్పూర్(టి) తాలూకా సమితి మాజీ అధ్యక్షుడు దివంగత మల్కాజిరి భిక్షపతి జ్ఞాపకార్థం మంచిర్యాల పల్స్ క్రిటికట్ కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన, వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఉచిత రక్తదాన, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీ యమని చెప్పారు తాను కూడా ప్రభుత్వ పరంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మ, జడ్పీటీసీ శ్యాంనాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంతానికి మల్కాజిరి భిక్షపతి చేసిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం సర్పంచు మహేందర్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కాజిరి ప్రసాద్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచు కీజన్ హుస్సేన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింగ్‌రావు, మల్కాజిగిరి సరోజ, రాజు, ఎంపీటీసీ స్వాతి, మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అకీల్, కాంగ్రెస్ నాయకుడు రాజు, టీఆర్ఎస్ నాయకులు దుర్గం విక్రం, రాజేందర్, వైద్యులు రవి, మహేందర్‌రెడ్డి, అనుషారాణి, పల్స్ క్రిటికల్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

దహెగాం : మండల కేంద్రం నుంచి పంబాపూర్‌కు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. పంబాపూర్ గ్రామానికి చెందిన కొడిపె రమేష్ అనే వ్యక్తి మద్యం తరలిస్తుండగా పట్టుకుని అతని వద్ద నుంచి 50 బాటిళ్ల మద్యం స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయించినట్లయితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిరుపేద విద్యార్థులను ఆదుకుంటాం

● బండారి ఫణికుమార్ మెమోరియల్ ట్రస్టు చైర్మన్ రమేష్‌గౌడ్



విద్యార్థులకు మెమొంటోను అందజేస్తున్న ట్రస్టు చైర్మన్

కాగజ్‌నగర్: ఉమ్మడి జిల్లాలో ఉన్న నిరుపేద విద్యార్థులను అన్ని విధాల ఆదుకుంటామని బండారి ఫణికుమార్ మెమోరియల్ ట్రస్టు చైర్మన్, రెబ్బెన తహసీల్దార్ రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలో ప్రయివేటు పాఠశాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేద విద్యార్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న వారిని తప్పకుండా ఆదుకుంటామన్నారు. అలాగే సామాజికంగా ఈ ట్రస్టు ఆధ్వర్యంలో కూడా సేవలు చేస్తున్నట్టు వివరించారు. తన కుమారుడి పేరిట ఏర్పాటు చేసిన ఈ ట్రస్టు సేవలు ఉమ్మడి జిల్లాలో అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సమావేశంలో మెమోరియల్ ట్రస్టు సభ్యులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తేలిక పాటి వర్షం

చింతలమానెపల్లి : మండలంలో శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం మధ్యాహ్నం వరకు తేలిక పాటి వర్షం కురిసింది. దీంతో రోడ్లు బురదమయంగా మారాయి. ప్రస్తుతం కురుసున్న వర్షాలు మెట్ట పంటలకు ఉపకరిస్తాయని పేర్కొంటున్నారు. కాగా కొందరు రైతులు వరినాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

● బెజ్జూరులో..

బెజ్జూరు : బెజ్జూరు, పెంచికలపేట మండలాల్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు ఎడతెరిపి లేకుండా ముసురు కురుస్తోంది. కొద్ది రోజులు గా వర్షాలు కురియక పోగా పంటలన్ని ఎండిపోయే దశకు చేరుకున్నాయి. కాగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు పంటలకు ఊపిరి పోస్తున్నాయి. ముఖ్యంగా నారు ముదురి పోతుండడంతో రైతులు నాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

హలో.. హలో..

కాగజ్‌నగర్
మండల అధికారుల సెల్ నంబర్లు

సబ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం	08738-238266
రెవెన్యూ కార్యాలయం	08738-238172
ఎంపీడీఓ కార్యాలయం	08738-238109
సబ్ ట్రెజరరీ కార్యాలయం	08738-238745
ఎక్సైజ్ కార్యాలయం	08738-238139
అటవీ శాఖ కార్యాలయం	08738-238083
అటవీ డివిజన్ కార్పొరేషన్	08738-238136
ట్రాన్స్‌కో	08738-238014
ఈ-సేవ	08738-235949
ఎస్‌డీఓటి	08738-238099
తంతి తపాల	08738-238013
వ్యవసాయ మార్కెట్ కమిటీ	08738-238090
డివిజనల్ పోలీసు కార్యాలయం	08738-238144
సర్కిల్ కార్యాలయం	08738-238777
పోలీసు స్టేషన్	08738-238033
స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్	08738-238012
ఆంధ్రాబ్యాంకు	08738-238008
ఆంధ్రాబ్యాంకు(కోసిని)	08738-238168
దక్కన్ గ్రామీణ బ్యాంకు	08738-238181
దక్కన్ గ్రామీణ బ్యాంకు పెట్రోల్ పంపు	08738-236181
ఏడీసీసీ బ్యాంకు	08738-238124
రైల్వే ఎంక్వైరీ	08738-238717, 139
బస్టాండు	7382925039

పట్టాదారు సర్వేకు రైతులు సహకరించాలి

● రెవెన్యూ సర్వే బృందం


వాంకిడి: ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటా పట్టాదారు సర్వేకు రైతులు పూర్తి సహకారం అందించాలని రెవెన్యూ సర్వే బృందం సభ్యులు కోరారు. శనివారం మండలంలోని సవ్వాతి, ఇందాని, ఖెడెగాం గ్రామాల్లో ఇంటింటా పట్టాదారు సర్వేను చేపట్టారు. గ్రామాల్లో ఉన్న పట్టా భూములకు సంబంధించి పూర్తి సమాచారాన్ని రైతుల నుంచి సేకరించి నమోదు చేసుకున్నారు. రైతులు అందుబాటులో ఉండి తమ వద్ద ఉన్న భూములకు సంబంధించిన ధ్రువపత్రాలను అందించి సహకరించాలన్నారు. కార్యక్రమాల్లో సర్వే బృందం సభ్యులు సురేష్, కనకేశ్వర్, శ్రీనివాస్, దేవరావు, విశ్వాస్, విజయ్ కుమార్, లక్ష్మయ్య, అనంత్‌రావు, తిరుపతి, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● కెరమెరిలో...

కెరమెరి : మండలంలోని కేలి(కె), నిశాని గ్రామాల్లో శనివారం మండల రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ దయాకర్, దేవ్ మాట్లాడుతూ గ్రామాల్లోన్ని ప్రతి సెంటు భూమికి లెక్క ఉంటుందని చెప్పారు. రైతులు పూర్తి వివరాలు అందించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు తుకారాం, నారాయణ, ధనుంజయ్, మోహన్‌రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● రెబ్బెనలో...

రెబ్బెన: మండలంలోని ఆయా గ్రామాలలో యుద్ధ ప్రాతిపాదికన భూ సర్వే కొనసాగుతుంది. ఇందులో భాగంగా శనివారం కిష్టాపూర్, తక్కల్లపల్లి గ్రామాలలో స్థానిక వీఆర్ఓల ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల భూముల వివరాలను తెలుసుకుంటు అందుకు సంబంధించిన పట్టేదారు పాసు పుస్తకాలతో పాటు పహణీలను సరిచూస్తూ రికార్డులలో నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో వీఆర్ఓలు ఉమ్‌లాల్, మల్లేశ్, బాపు పాల్గొన్నారు.



ఖెడేగాంలో సర్వే చేపడుతున్న రెవెన్యూ అధికారులు

హలో.. హలో..

ఆసిఫాబాద్ మండల అధికారుల సెల్ నంబర్లు

తహసీల్దార్	: 9491053537
ఎంపీడీఓ	: 9908523068
ఎంఈఓ	: 9966343737
ఎంవీఐ	: 9949420666
ఈఈ ఇరిగేషన్	: 9701362473
ఈఈ పీఐయూ	: 9866257388
డీఈ హౌజింగ్	: 7799722700
సీడీపీఓ	: 9491051698
ఎఫ్ఆర్ఓ	: 9440810412
ఫైర్ ఆఫీసర్	: 9963722685
సీఐ ఆఫ్ పోలీసు	: 9440795060
ఎస్ఐ ఆఫ్ పోలీసు	: 9440795061
సీఐ ఎక్సైజ్	: 9440902718
ఏడీఏ(అగ్రికల్చర్)	: 8886614537
ఏఓ (అగ్రికల్చర్)	: 8886612897
డీఎం ఆర్టీసీ	: 9959226006
స్పెషల్ సబ్ జైలు	: 9494632381, 08733-179516
ఏఈ (ట్రాన్సుకో)	: 9440814181
ఏఈ పీఆర్	: 9440681468
ఏఈ ఆర్‌డబ్ల్యుఎస్	: 9949422790
ఏఈ పీఐయూ	: 9505310515
ఐకేపీ ఏపీఎం	: 9494043559
ఈజీఎస్ ఏపీఓ	: 8096604146
ఏడీఏ(ఎహెచ్)	: 8520939904
పశువైద్యాధికారి	: 8790997651
ఎస్‌పీహెచ్‌ఓ(అడపీహెచ్‌సీ)	: 9441838418
పీహెచ్‌సీ	: 8008553108
డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్	: 9849278404
ఏఎస్ఓ	: 8008301368
సబ్ ట్రెజరరీ	: 9981602432
జేటీఓ బీఎస్ఎన్ఎల్	: 9441608642
ఈఓ జీపీ	: 9676953238

సమాచారం...

ఆసిఫాబాద్‌రూరల్: పట్టణంలోని హడ్కోకాలనీలో గల మైనార్టీ ఫంక్షన్‌హాలులో ఆదివారం సేవ్ హ్యాండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంల మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలకు ఉచిత భోజన వసతితో పాటు మందులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి కలెక్టర్ చంపాలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ హాజరవుతారని తెలిపారు.

మీజిల్స్, రుబెల్లా టీకా వేయించాలి



సిర్పూర్(యూ)లో టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

సిర్పూర్(యూ): పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకా తప్పనిసరిగా వేయించాలని వైద్య సిబ్బంది సూచించారు. మండలంలోని పంగడి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య శాఖ అధికారులు మీజిల్స్, రుబెల్లా టీకా వేశారు. మండలంలోని పూల్లర,సీతాగోంది కేంద్రాలలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు టీకా వైద్య శాఖ సిబ్బంది వేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు మల్కు, ఉపాధ్యాయుడు మెస్రం నాగోరావు, వైద్య సిబ్బంది కవిత, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

● కెరమెరిలో...

కెరమెరి : మండలంలోని చందుగూడ పాఠశాలలో శనివాసం వైద్య సిబ్బంది విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకా వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

'ఏఐటీయూసీ పోరాటం ఫలితంగానే

కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపు'

రెబ్బెన: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘంతో పాటు ఎఐటీయూసీ చేపట్టిన పోరాటాల ఫలితంగానే పెరిగాయని ఏఐటీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం గోలేటి బ్రాంచ్ అధ్యక్షుడు బి.ఉపేందర్ తెలిపారు. శనివారం గోలేటి టౌన్ షిప్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. తమ పోరాటాల ఫలితంగానే ప్రస్తుతం సింగరేణిలో పని చేస్తున్న అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.359, సెమీ అన్ స్కిల్డ్ కార్మికులకు రూ.420, స్కిల్డ్ కార్మికులకు రూ.506, హైస్కిల్డ్ కార్మికులకు రూ.593 చొప్పున వేతనాలు పెరుగాయని చెప్పారు. పెరిగిన వేతనాలు కూడా త్వరలోనే వచ్చే అవకాశాలున్నట్టు తెలిపారు. సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి సీహెచ్ ఆశోక్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఆర్.నర్సయ్య, సతీష్, పోశం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

● ఎస్ఎల్‌పీ ప్రమోషన్లు తక్షణమే ఇవ్వాలి..

బెల్లంపల్లి ఏరియాలో పని చేస్తున్న సింగరేణి కార్మికులకు ఎస్ఎల్‌పీ ప్రమోషన్లు తక్షణమే ఇవ్వాలని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం గోలేటిటౌన్‌షిప్‌లోని కేఎల్ మహేంద్రభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాలోని కార్మికులకు 1.1.2017 నుంచి రావాల్సిన ఎస్ఎల్‌పీ ప్రమోషన్లు గుర్తింపు కార్మిక సంఘం అయిన టీబీజీకేఎస్ నాయకుల నిర్లక్ష్యం మూలంగా నిలిచిపోయాయని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అలాగే ఈపీ ఆపరేటర్లకు సీ గ్రేడ్ , బీ గ్రేడ్ పరిక్షలు నిర్వహించి రెండు నెలలు గడుస్తున్నా పదోన్నతులు ఇవ్వ డం లేదన్నారు. ఇప్పటికైనా వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చ రించారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జగ్గయ్య, రాజేష్, దివాకర్, శ్రీనివాస్, వెంకటేశ్, పీవీ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణి

రెబ్బెన : ప్రపంచ ఫొటోగ్రాఫీ దినోత్సవాన్ని పురష్కరించుకుని శనివారం మండలంలోని ఫొటోగ్రాఫర్లు రోగులుకు పండ్ల పంపి ణీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యురాలు నాగమణి , ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షులు కుమారస్వామి, గోపి, ప్రధానకార్యదర్శి బి.ఆశన్న, కోశాధికారి టి.ప్రకాష్, గౌరవ అధ్యక్షుడు ఎస్.మొగిలి, బి.మల్లేష్, పి.రాజు పాల్గొన్నారు.

ఏరియా స్టోర్‌లో స్వచ్ఛ పక్వాడా

రెబ్బెన : బెల్లంపల్లి ఏరియా గోలేటి సింగరేణి స్టోర్ ఆవరణలో శనివారం స్వచ్ఛభారత్ పక్వాడా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్టోర్ పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు చెత్తచెదారాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో డీవైజీఎం గౌరిశంకర్, గోపాలకృష్ణ, సరోత్తమరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్, భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని వినతి



సర్పంచుకు వినతి పత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: పట్టణంలోని బజార్‌వాడీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని శనివారం బీజేపీ నాయకులు ఆఫాబాద్ మేజర్ పంచాయతీ సర్పంచ్ మర్సుకోల సరస్వతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు కాంద్రె విశాల్ మాట్లాడుతూ ఎల్ఐజీ కాలనీ స్కూల్ ఆవరణలో ఉన్న చేతి పంపు నెల రోజులుగా పని చేయడం లేదని చెప్పారు. దీంతో విద్యార్థులతో పాటు కాలనీ వాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి బోర్‌వెల్‌కు మరమ్మతు లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఆమ్టె శ్రీమతి, మండల ప్రధాన కార్యదర్శి కేంద్రె నిర్మల, కోశాధికారి డి.రాధిక, కాలనీవాసులు పార్వతి, సోఫి యా, సల్మా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున ప్రయాణం

వాంకిడి: ఆర్‌టీసీ బస్సు టాప్‌పైన కూర్చోని ప్రయాణించడం ప్రమాదమని తెలిసినా ప్రజలు వెళ్లక తప్పడంలేదు. ఆసిఫాబాద్ ఆర్‌టీసీ డిపో నుంచి వాంకిడి మండలంలోని ఇందాని గ్రామం మీదుగా మహారాష్ట్రలోని బారి వరకు ప్రతి రోజు బస్సు నడుస్తోంది. నిత్యం ఆసిఫాబాద్ ప్రాంతాల నుంచే కాకుండా వాంకిడి మండలంలోని తేజిగూడ, ఘాట్‌జనగామ, ఖిరిడి, నవేగూడ, ఇందాని తదితర గ్రామాల ప్రజలు మహారాష్ట్రకు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా శనివారం ఆసిఫాబాద్ వారసంత కావడంతో వాంకిడి మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు గ్రామల ప్రజలు నిత్యావసరసరుకుల కొనుగోలుకు వచ్చారు. ఆర్‌టీసీ బస్సు ఉదయం, సాయంత్రం రెండు సార్లు మాత్రమే నడుస్తుండడంతో ప్రయాణికులకు బస్సు లోపల స్థలం సరిపోక టాప్‌పైన కూర్చుని ప్రయాణం చేస్తున్నారు. ఇందాని గ్రామంలో రోడ్డుకు ఇరువైపు విద్యుత్ తీగలు వేళాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. అయినప్పటికీ ప్రయాణికులు వెళ్లక తప్పడం లేదు. ఆర్‌టీసీ అధికారులు సంత కొనసాగే రోజు అదనంగా మరో ట్రిప్పు బస్సు సదుపాయం కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



బస్సు టాప్ పైన కూర్చోని వెళ్తున్న ప్రయాణికులు

ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని ర్యాలీ, ధర్నా

- జాయింట్ కలెక్టర్‌కు వినతి



జేసీకి వినతిపత్రం సమర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని, వర్గీకరణను పార్లమెంట్ తిరస్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కేంద్ర కమిటీ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోర్కర్, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్యలు మాట్లాడుతూ ఎస్సీలను ఏబీసీడీ వర్గీకరణ చేయవద్దన్నారు. పార్లమెంట్ ఎస్సీ వర్గీకరణ బిల్లును తిరస్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన వర్గీకరణ తీర్మానాన్ని రద్దు చేసుకోవాలన్నారు. ఎస్సీలలో ఉన్న మాదిగలు ఒకవైపు క్రిష్టియన్లుగా ఉండి మరోవైపు ఎస్సీలుగా లబ్ధి పొందుతున్నారన్నారు. జనాభా ప్రతిపాదికన ప్రభుత్వపరంగా అన్ని రంగాలలో ముఖ్యంగా రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా పదవులు పొందుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా మాదిగలు రాజకీయంగా లబ్ధి పొందాలని, వర్గీకరణతో ఇంకా అధిక లాభాలు పొందాలని, పోరాటం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రిజర్వేషన్ వర్గీకరణకు బదులు, రిజర్వేషన్ పెంచుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్‌కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి ఆత్మరాం, గౌరవ అధ్యక్షుడు కాంబ్లె పుల్లయ్య, నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం తిరుపతి, శ్యాంరావు దుర్గె, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మోవాడ్ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డీడీ

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ మండలంలోని మోవాడ్ ఆశ్రమ పాఠశాలను శనివారం డిప్యూటీ డైరెక్టర్ కళ్యాణ్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, బోధన తీరు, మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ప్రధానోపాధ్యాయుడు తిరుపతి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈయన వెంట డీటీడీఓ కృష్ణనాయక్, ఏటీడీఓ కనకదుర్గ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దామోదర్, ఉపాధ్యాయులు ప్రేమ్‌సింగ్, విజయశాంతి, విజేష్, సంపత్, సుభాష్, ధృపద, వినోద్, శ్రీదేవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకుడు



ఎంఆర్ వ్యాక్సిన్ పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు ఆజ్మాన్

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ మండలంలోని ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకుడు ఆజ్మాన్ శనివారం పరిశీలించారు. శనివారం మండలంలోని ఇప్పల్‌నవేగాం, సాలేగూడ, టీఆర్ నగర్, కెజిబీవీ, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, పట్టణంలోని పలు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా కేంద్రాలలో ఎంఆర్ వ్యాక్సిన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈయన వెంట సామాజిక జిల్లా ఆరోగ్య ఆధికారిణి విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ శ్యాంలాల్, హెల్త్ ఆసిస్టెంట్ ఉత్తం, ఏఎన్‌ఎం, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

వీడని చిక్కుముడి..

- ఎస్పీఎం 'ఆస్తిపన్ను' రూ.9 కోట్లు
- న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు మున్సిపల్ అధికారుల ఏర్పాట్లు

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి దీర్ఘకాలికంగా ఆస్తి పన్ను చెల్లించనిది ఎస్పీఎం ఒక్కటే ఉంది. ఎనిమిది సంవత్సరాలుగా మిల్లు నుంచి ఎలాంటి చెల్లింపులు లేకవటంతో ఆస్తిపన్ను వివరాలను ఏడాది క్రితం మున్సిపల్ అధికారులు రూ.9 కోట్లు బకాయి పడినట్టు తేల్చారు. అయితే ఇంత పెద్దమొత్తం డబ్బులను ఎలా రాబాట్టుకోవాలన్నది ఇప్పటికీ వీడని చిక్కుముడిగా ఉంది. ప్రధానంగా ఎస్పీఎం మూతపడి ఇప్పటికి మూడేళ్ల గడిచింది. అయితే ఇంతవరకు మిల్లు తెరువకపోవటం.. ఎస్పీఎం యాజమాన్యం ఐడీబీఐ బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు చెల్లించకపోవటంతో ఏడాదిన్నర క్రితం మిల్లు ఆస్తులను అధికారికంగా జప్తుచేసిన విషయం తెలిసిందే. బ్యాంకర్లు తమ డబ్బుల వసూలు కోసం ఆస్తుల వేలానికి ఎనిమిది నెలల క్రితం టెండరు ప్రక్రియ కూడా చేపట్టారు. బడా పారిశ్రామికవేత్తలు రాకపోవటంతో టెండరు ప్రక్రియ వాయిదా వేశారు. ఎస్పీఎం నుంచి మున్సిపాలిటీకి రావాల్సిన ఆస్తిపన్ను రూ.9 కోట్ల బకాయి సమస్యను వెంటనే తేల్చాలని ఐడీబీఐ బ్యాంకు అధికారులకు కూడా మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో సమస్య మరింత జఠిలమైంది.



సిర్పూర్ పేపరు మిల్లు వ్యూ

ఆస్తుల జప్తుతోనే మరిన్ని తంటాలు..

ఎస్పీఎం యాజమాన్యం 2003లో ఆధునికీకరణ పేరిట వివిధ బ్యాంకుల్లో రూ.423 కోట్ల రుణాన్ని తీసుకొంది. అయితే ఈ డబ్బులు చెల్లించకపోవటంతో ఏడాదిన్నర క్రితం పూర్తిస్థాయిలో ఐడీబీఐ బ్యాంకు అధికారులు జప్తు చేశారు. తిరిగి ఎనిమిది నెలల్లోనే టెండరు ప్రక్రియ కూడా చేపట్టారు. ఇక్కడివరకు బ్యాంకు అధికారులు ఇచ్చిన రుణాన్ని తిరిగి రాబట్టుకునేందుకు ప్రక్రియ బాగానే ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న మున్సిపాలిటీ నుంచి రావాల్సి ఆస్తిపన్ను సమస్య ఇప్పుడు గుదిబండగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మిల్లు తాలూకు ఆస్తి పన్ను చెల్లించాలని 2005లో ఎస్పీఎం యాజమాన్యానికి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. తాము రూ.5కోట్ల మేర ఆస్తి పన్ను బకాయిలు చెల్లించలేమని మున్సిపల్ అధికారులకు నోటీసులు కూడా అందజేశారు. దీంతో అప్పటి కౌన్సిల్ అధికారులు వెంటనే మిల్లు ఆస్తులను జప్తు చేశారు. మళ్లీ యాజమాన్యానికి నోటీసులు జారీచేశారు. ఈ నోటీసుల ఆధారంగా ఎస్పీఎం యాజమాన్యం వెంటనే హైకోర్టును ఆశ్రయించింది. దీంతో కోర్టు పరిధికి వెళ్లడంతో సమస్య ఎటూ తేలకుండా ఉంది. ఈ నేపథ్యంలో మిల్లు మూతబడడం, ఆస్తులను జప్తు చేయటం ప్రక్రియ అంతా వెనువెంటే జరిగిపోయాయి. తమకు రావాల్సిన డబ్బులను వసూలు చేసే క్రమంలో మున్సిపల్ అధికారులు నేరుగా ఐడీబీఐ బ్యాంకు అధికారులకు ముందస్తు నోటీసులు జారీచేశారు. మిల్లు నుంచి రావాల్సిన రూ.9 కోట్ల బకాయిలు తేల్చాలని లేని పక్షంలో స్థానికంగా ఉండే అధికారాలను వినియోగించుకుంటామని ఖరాఖండీగా తేల్చి చెప్పారు.

బ్యాంకును నుంచి స్పందన కరువు..

అయినా కూడా ఐడీబీఐ బ్యాంకు అధికారులు నుంచి కూడా ఇంతవరకు ఎలాంటి స్పందన రావటం లేదు. దీంతో ప్రత్యామ్నాయ దిశగా మున్సిపల్ అధికారులు మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు పూర్తిస్థాయిలో సన్నాహాలు చేస్తున్నారు. ఐడీబీఐ బ్యాంకు అధికారులు కూడా తమ ప్రయత్నంలో టెండరు ప్రక్రియ చేపట్టేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. ఆలోపే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలంటూ హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవాలనే ప్రయత్నంలో మున్సిపల్ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.

ఐడీబీఐ బ్యాంకు అధికారులకు నోటీసులిచ్చాం..

-తిరుపతి, కమిషనర్, కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి రూ.9 కోట్ల మేర ఆస్తిపన్ను రావాల్సి ఉంది. ఈ విషయంలో గతంలో మున్సిపాల్టీ నుంచి ఎస్పీఎం యాజమాన్యానికి కూడా నోటీసులు అందజేశాం. ఈ నోటీసుల ఆధారంగానే హైకోర్టును ఆశ్రయించింది. కోర్టులో కేసు నడుస్తోంది. బ్యాంకు అధికారులు మిల్లు స్థలాలను అధికారికంగా జప్తు చేసి టెండరు ప్రక్రియకు తెరలేపారు. ఆస్తి పన్ను వసూలు విషయంలో కూడా మళ్లీ అన్ని నివేదికలతో నేరుగా హైకోర్టును ఆశ్రయించనున్నాం. ఇంతవరకు బ్యాంకు నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

పూర్తి స్థాయిలో నివేదికలు రూపొందించాం

-క్రాంతి, సీనియర్ అసిస్టెంట్ , మున్సిపాల్టీ కాగజ్‌నగర్



ఎస్పీఎం ఆస్తి పన్ను విషయంలో పూర్తి స్థాయి నివేదికలు రూపొందించటం జరిగింది. ఎస్పీఎం ఆస్తులు బ్యాంకు పరిధిలో ఉన్న నేపథ్యంలో కూడా తదుపరి టెండరు వేసే క్రమంలో తమ సమస్య పరిష్కరించాలని స్పష్టమైన నోటీసులు కూడా జారీ చేయటం జరిగింది. అయినా కూడా ఇంత వరకు బ్యాంకర్ల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ప్రత్యామ్నాయంగా ఆస్తి పన్ను సమస్య విషయంలో సమగ్ర స్థాయిలో నివేదిక రూపొందించాం.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే

- పట్టణంలో ర్యాలీ.. కలెక్టర్‌కు జ్ఞాపిక అందజేత



కలెక్టర్ చంపాలాల్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

ఆసిఫాబాద్ రూరల్: ప్రపంచ ఫొటోగ్రఫీ డేను ఆసిఫాబాద్ పట్టణంలో ఫొటో, వీడియోగ్రాఫర్‌లు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధానవీధుల్లో ఫొటో, వీడియోగ్రాఫర్లు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్ చంపాలాల్‌కు ఆయన చిత్రపటంతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చంపాలాల్ జిల్లాలో ఫొటో, వీడియోగ్రాఫర్ల ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఫొటో, వీడియో కెమెరాలు సబ్సిడీపై అందించాలని, ప్రభుత్వానికి సంబంధించి కార్యక్రమాల్లో అవకాశం కల్పించాలని, యూనియన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, వాంకిడి ఫొటో, వీడియోగ్రాఫర్లు షమీర్, వినయ్, సందీప్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త జిల్లాల ప్రకారమే డీఎస్సీని నిర్వహించాలని ఆందోళన

- కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి
- అభ్యర్థులకు కాంగ్రెస్ నాయకుల మద్దతు

ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న డీఎస్సీ అభ్యర్థులు



ఆసిఫాబాద్ రూరల్: కొత్త జిల్లాల ప్రకారం డీఎస్సీని నిర్వహించాలని కోరుతూ డీఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో అభ్యర్థులు శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిర్వహించే డీఎస్సీని నూతన జిల్లాల ప్రకారంమే నిర్వహించి వెనకబడిన, సరిహద్దు అభ్యర్థులందరికి న్యాయం చేయాలని కోరారు. డీఎస్సీని ఉమ్మడి జిల్లాగా నిర్వహిస్తే కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియమకాలను నూతన జిల్లాల వారిగా నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చంపాలాల్‌కు వినతి పత్రం సమర్పించారు. అలాగే నూతన జిల్లా ప్రకారమే డీఎస్సీని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఆందోళన చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులకు కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ మర్సుకోల సరస్వతీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు బాలేష్‌గౌడ్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు సురేష్, సందీప్, అరుణ్, విజయ్‌కుమార్, రాజు, రాజ్‌కుమార్, రవీందర్, సాయికిరణ్, వినోద్, సాయితేజ, లక్ష్మినారాయణ, ప్రమోద్, మధుకర్, రాజశేఖర్, ప్రవీణ్, రుషిరాం, రవి, రాజుబాయి, అనసూర్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

కిలిమంజారో పర్వతారోహణ చేసిన విద్యార్థికి ఘన స్వాగతం ● విద్యార్థిని సన్మానించిన కలెక్టర్, ఎమ్మెల్యే

ఆసిఫాబాద్ రూరల్: కృషి, పట్టుదల ఉంటే సాధ్యం కానిది లేదని కుమరంభీం జిల్లా కలెక్టర్ చంపాలాల్ అన్నారు. శనివారం కిలిమంజారో పర్వతారోహణ చేసిన జిల్లాకు చెందిన విద్యార్థి నాయిని మల్లేష్ ఆసిఫాబాద్ చేరుకోవడంతో పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, స్వేరోస్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ పట్టణంలోని కుమరం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి మల్లేష్‌తో పాటు అతని తల్లిదండ్రులను కలెక్టర్ చంపాలాల్, ఎమ్మెల్యే కోవలక్ష్మిలు శాలువాలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుమరం భీం జిల్లాకు చెందిన విద్యార్థి కిలిమంజారో పర్వతారోహన చేయడం అభినందనీయమన్నారు. దీంతో జిల్లా పేరు చరిత్రలో నిలిచి పోతుందన్నారు. విద్యార్థి తన సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని కొనియాడారు. ఎన్ని కష్టాలు వచ్చిన సాధించాలనే తపనతో లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాకే కాకుండా పాఠశాల, తల్లిదండ్రులకు, గురువులకు ఎంతో గర్వకారణమన్నారు. రాబోవు కాలంలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ కిలిమంజారో పర్వతారోహన్ని జిల్లాకు చెందిన విద్యార్థి అధిరోహించి ఆదివాసీల్లో చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆదివాసీలకు స్ఫూర్తిగా మారాడని అన్నారు. పర్వతారోహణపై కుమరం భీం, అంబేద్కర్, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలను ప్రదర్శించి, శిఖరంపై త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి దేశ ఖ్యాతిని చాటాడని అన్నారు. ఆదివాసీల్లో గుర్తింపు తెచ్చారని అన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు తీసుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంగా విద్యార్థి మహేష్‌ను స్వేరోస్, తెలంగాణ జాగృతితో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ కనక యాదవ్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్, డీఆర్‌డీఓ శంకర్, రీజనల్ కో ఆర్డినేటర్ రమేష్, డీసీఓలు సత్యనారాయణ, గంగాధర్, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్‌రెడ్డి, రాజారాం, స్వేరోస్ నాయకులు ఊశన్న, హేమంత్‌సిండే, లక్ష్మణ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.


కుమరం భీం విగ్రహానికి పూల మాల వేస్తున్న విద్యార్థి మల్లేష్

ఆర్థిక సహాయం అందజేత

మంచిర్యాల క్రైం: దక్షణాఫ్రికాలోని కిలిమంజారో 5895 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన ఆదిమ గిరిజన తెగకు చెందిన మల్లేష్‌ను శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ తాళ్లపెల్లి దీపిక, బాస్కర్‌గౌడ్‌ల కుమారుడు పేద విద్యార్థి అయినప్పటికీ ఎంబీబీఎస్‌లో రాష్ట్ర స్థాయిలో 1603 ర్యాంకును సాధించి జిల్లా యువజన సర్వీస్‌లు, గ్రామాభివృద్ధి శాఖల సహకారంతో చదువుకున్నందుకు గాను రూ.1.6లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక


ఎంపికైన క్రీడాకారులు

బెల్లంపల్లి టౌన్: పట్టణ ంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జిల్లా క్యారమ్స్ జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. ఈ పోటీలను జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ కన్వీనర్ తనుగుల రాజన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అయిన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జిల్లాల నుంచి క్యారమ్స్ క్రీడాకారులకు రాష్ట్ర పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టు ఎంపికకొరకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఆయన వెల్లడించారు. పురుషుల విభాగం క్రీడాకారులు ఎస్ మహేష్ బెల్లంపల్లి, ఆర్ సృజన్‌కుమార్ శ్రీరాంపూర్, కే మల్లేష్ బెల్లంపల్లి, సురేష్ శ్రీరాంపూర్, ఎం రమేష్ శ్రీరాంపూర్, కే శ్రీనివాస్ శ్రీరాంపూర్, ఆదిలాబాద్ పురుషుల జట్టు... ఏ రమేష్ ఆదిలాబాద్, రాహుల్, డీ శ్యాంసుందర్, సృజన్, ఎండీ రంజాన్, కుమ్రంభీం పురుషుల జట్టు..... కేహెచ్ శంషోద్దీన్, వీ రమేష్, జీ సురేందర్, డీ శ్రావణ్, రియాజ్‌అహ్మద్, ఏ అనీల్‌లు ఎంపికైనట్లు తెలిపారు. అంతే కాకుండా మంచిర్యాల జిల్లా మహిళల జట్టులో ఎం స్వాతి, ఉస్నీసా, సౌమ్య, కే. అశ్విని, ఏ సాయిప్రియ, ప్రియాంక, ప్రవిత, కుమ్రంభీం జిల్లా మహిళల జట్టు... సరిష్మాగౌడ్, రమ్య, టీ రమ్య, కే మల్లిక, స్నేహలు ఎంపికైనట్లు తె లిపారు. ఈ పోటీల్లో ఎంపికైన జిల్లా క్రీడాకారులు ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లా ఎన్‌టీపీసీలో జరిగే రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ క్యారమ్స్ పోటీల్లో వీరు పాల్గొంటారని వివరించారు.

అటవీశాఖ ఉద్యోగాలకు శిక్షణ

మంచిర్యాల టౌన్: ఇటీవల ప్రకటించిన అటవీశాఖ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు టీఎస్ బీసీ ఈఎస్‌డీ అండ్ ట్రైనింగ్ సెంటర్(టీఎస్ బీసీ స్టడీ సర్కిల్) ఆదిలాబాద్ డైరెక్టర్ జి ప్రవీణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీట్ అధికారులు, సెక్షన్ ఆఫీసర్లు, రేంజ్ అధికారుల ఉద్యోగాల రాత పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు www.tsbcstudycircles.cgg.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

సెప్టెంబర్ 4 నుంచి ఆదిలాబాద్‌లోని రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రంలో శిక్షణ తరగతులు ప్రారంభించనుండగా 45 రోజులపాటు కొనసాగనున్నట్లు తెలిపారు.

ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు వాయిదా

మంచిర్యాల టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరగాల్సిన అండర్-14, 17 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీలు వర్షం కారణంగా వాయిదా పడ్డట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రేని రాజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలను తిరిగి ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

'కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని పాలకులు'

నస్పూర్: కార్మిక వర్గ ప్రయోజనాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం మూలంగా సామాజిక భద్రతను కల్పించలేని హీన స్థితి నెలకొందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు) రాష్ట్ర అధ్యక్షుడు వి. కృష్ణ ధ్వజమెత్తారు. రెండు రోజుల పాటు జరిగే ఇఫ్టూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీసీసీలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కృష్ణ మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా పాలకులు కార్మిక చట్టాలను సరిగా అమలు చేయకుండా విస్మరించడం జరుగుతుందని విమర్శించారు. దేశంలో 40 కోట్ల కార్మిక వర్గంలో కేవలం 5 కోట్ల శ్రామికులకు మాత్రమే సమాజిక భద్రత చట్టం అమలు అవుతుందన్నారు. మిగిలిన 35 కోట్ల శ్రమ జీవులకు కార్మిక వేతన చట్టం, ప్రావిడెంట్ ఫండ్, బోనస్, ఐఎస్ఐ, గ్రాట్యుటీ, తదితర చట్టాలు అమలు కాని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సంపత్, ఎస్‌ఎల్ పద్మ పాల్గొన్నారు.

'హామీలను విస్మరించిన టీఆర్ఎస్ ప్రభుత్వం'

జైపూర్: టీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెంచు రమేశ్ ఆరోపించారు. మంచిర్యాల జిల్లా పరిధి ముదిగుంట గ్రామ పంచాయతి కానుకూరు శివారులో గల ప్రభుత్వ మిగులు భూములను నిరుపేదలైన వారికి పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం కానుకూరులో కానుకూరు భూపోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశమైన ఆయన రక్షిత అటవీ ప్రాంతంలో కలుపుకున్న సుమారు 1800 ఎకరాల భూమిని గుర్తించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ పరంగా పంపిణీ చేసిన ఈ భూమిని రక్షిత అటవీ ప్రాంతంలో అక్రమంగా కలుపుకోవడం జరిగిందని, రెవెన్యూ రికార్డుల్లో మిగులు భూములుగా చూపిస్తున్నా స్వాధీనపర్చుకోవడంలో జాప్యం చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ పంపిణీ చేయడంతో పాటు పట్టాదార్ పాసు పుస్తకాలు పంపిణీ చేసిన భూముల్లో పంటలు సాగు చేసిన సందర్భాలను గ్రామస్తులు చెప్పుకొస్తున్నా అధికారులు మాత్రం రక్షిత అటవీ ప్రాంతంలో కలిసిన భూమిని వెలికితీయకపోవడం బాధాకరమని ఆరోపించారు. ఈ విషయమై 20 సంవత్సరాలుగా ఇక్కడి భూముల విషయంలో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం ఒక్క అడుగు ముందుకు వేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు సంతోష్, ఉపాధ్యక్షులు జైపాల్ సింగ్, భూపోరాట సమితి కన్వీనర్ శ్రీనివాస్, రవి, రాజన్న, వెంకటేశం, ముదనయ్య, మదునక్క తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి మెంచు రమేశ్

నేడు బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం ఆదివారం శ్రీరాంపూర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ఎస్ బీఓఈఎస్ ఏరియా కన్వీనర్లు పుప్పాల సత్యనారాయణ, పిట్టల బాబురావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వారు శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. బీసీ, ఓబీసీ ఉద్యోగులకు పదోన్నతులు, ఆర్వోఆర్ వర్తింపు, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వర్‌రావు, రమేష్ హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు.

స్వరాష్ట్రంలోనే సింగరేణి అభివృద్ధి

● డిప్యూటి స్పీకర్ పద్మదేవేందర్‌రెడ్డి



ఓసీపీ-2 ప్రాజెక్టును సందర్శించిన డిప్యూటి స్పీకర్

మంథని(రామగిరి): స్వరాష్ట్రంలోనే సింగరేణి అభివృద్ధి పథంలో పయనిస్తోందని డిప్యూటి స్పీకర్ పద్మదేవేందర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కమాన్‌పూర్, రామగిరి ఉమ్మడి మండలాల్లో పర్యటించిన ఆమె ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2 ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటి స్పీకర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావంతో గణనీయమైన అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం ఓసీపీ-2 వ్యూపాయింట్ ద్వార ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను డిప్యూటి స్పీకర్‌కు ఆర్జీ-3 జీఎం రాజేందర్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గంటవెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

నేడు కేంద్రమంత్రిని కలవనున్న కాంట్రాక్టు కార్మిక సంఘాలు

శ్రీరాంపూర్: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జేబీసీసీఐ ఒప్పందాల ప్రకారం హెచ్‌పీసీ వేతనాల అమలుకై కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర కార్మిక మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి చర్చించనున్నట్లు ఎస్‌సీసీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపర్తి శంకర్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సింగరేణి యాజమాన్యం అంగీకరించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

స్వచ్ఛ్ పక్వాడ్‌పై రివ్యూ సమావేశం

మంథని(రామగిరి): సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో శనివారం స్వచ్ఛ్‌పక్వాడ్‌పై ఆర్జీ-3, ఏపిఏ జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. 23న అన్ని గనులపై ప్రతిజ్ఞ, స్వచ్ఛ్‌పక్వాడ్‌పై నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఏజీఎం టీవీరావు, ఎస్వోటూ జీఎం శ్రీనివాస్, అధికారులు రఘుకుమార్, జగన్‌మోహన్‌రావు, సోలోమన్, వెంకట్‌రావు, లక్ష్మీపతిగౌడ్, దుర్గా ప్రసాద్, ప్రభాకర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

'పైరవీలకే పరిమితమైన టీబీజీకేఎస్'

యైటింక్లయిన్‌కాలనీ: గుర్తింపు కార్మిక సంఘంగా టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే కార్మికుల సమస్యలను పక్కన పెట్టి పైరవీలకే పరిమితమైందని హెచ్‌ఎంఎస్ ఆర్‌జీ-2 ఉపాధ్యక్షుడు దశరథం ఆరోపించారు. శనివారం ఓసీపీ-3 ఓల్డ్ సైటాఫీస్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. హెచ్‌ఎంఎస్ నాయకులు కార్మికుల కోసం కొట్లాడి జైళ్లకు వెళ్తే అవినీతి ఆరోపణలతో టీబీజీకేఎస్ నాయకులు జైళ్లకు వెళ్లినట్టు ఆరోపించారు. గేట్ మీటింగ్‌లో నాయకులు యాదగిరి సత్తయ్య, ప్రతాప్‌రావు, రామయ్య, సోమయాజులు, ఉస్మాన్, కోటేశ్వర్‌రావు, వీరమల్లు పాల్గొన్నారు.

'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి'

గోదావరిఖని: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తోకల రమేష్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచమంటూ సింగరేణి శుక్రవారం జీఓ విడుదల చేసిందని, దీంతో కార్మికులు సంబరపడాల్సిన పని లేదని, ఈ జీఓతో కార్మికుల బతుకులు బాగుపడవన్నారు.

గత ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కోరా రు. జాతీయ సంఘాలు మా పోరాటం ద్వారానే వేతనాలు పెరిగాయని గ్లోబల్ ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. యాజమాన్యంపై, ప్రభుత్వపై పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్మికుల జీతాలు 21 శాతం పెంపు

● 1వ కేటగిరీకి కనీస పెరుగుదల రూ. 5,143.98 ● గ్రేడ్ ఏకు రూ. 9,352.15 ● 2016 జూలై 1 నుంచి అమలు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల/గోదావరిఖని)

బొగ్గుగని కార్మికుల పదవ వేతన ఒప్పందం రాంచీలో శనివారం సాయంత్రం జరిగింది. ఐదు జాతీయ కార్మిక సంఘాలు, కేంద్ర బొగ్గుగని శాఖ అధికారులు, కోల్ ఇండియా దాని అనుబంధ, సింగరేణి అధికారులు ఈ మూడు రోజులు జరిగిన సమావేశాల్లో పాల్గొన్నారు. భారతదేశంలోని కోల్ ఇండియా దాని అనుబంధ సంస్థలతో పాటు తెలంగాణాలోని సింగరేణి సంస్థలో పని చేస్తున్న మూడున్నర లక్షల మంది బొగ్గు గని కార్మికుల వేతనాలను శనివారం నిర్ణయించారు. శనివారం జూలై 1, 2016 నాటికి ఉన్న కనీస బేసిక్, వీడీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్‌లపైన 21 శాతం పెంచడానికి అంగీకారం కుదిరింది. దీని వల్ల కనీసం ఒకటవ క్యాటగిరీలో ఉన్న కార్మికుడికి రూ. 5,143.98 పెరుగుదల, అలాగే ఏ గ్రేడ్ ఉద్యోగుల కనీస పెరుగుదల రూ. 9,352.15 ఉంటుంది. బేసిక్‌పై 4 శాతం ప్రత్యేక అలవెన్సు కొనసాగుతుంది.

అలాగే భూగర్భంలో పని చేసే కార్మికుల అలవెన్స్ గతంలో మాదిరే పన్నెండున్నర శాతం ఉంటుంది. మిగిలిన అన్ని అలవెన్సులు 9వ వేతన ఒప్పందంలో ఉన్న మాదిరే కొనసాగుతాయి.

● 9వ వేతన ఒప్పందంలో కనీస పెరుగుదల రూ. 3,513..

9వ వేతన ఒప్పందంలో కనీస వేతన పెరుగుదల రూ. 3,513 ఉండగా ఈసారి 1,630 రూపాయలు ఎక్కువ సాధించినట్లయింది. మొత్తంగా 2016 జూలై 1 నాటికి ఉన్న బేసిక్, వీడీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్ పైన రూ. 5,143.98 సాధించినట్లయింది.

రాంచీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోల్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో జేబీసీసీఐ - 10 సమావేశం జరిగింది. కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ బట్టాచార్య, సింగరేణి డైరెక్టర్ పర్సనల్ జే పవిత్రన్‌కుమార్, జీఎం పర్సనల్ ఆనం దరావు, ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, సీఐటీయూ నుంచి మంద నర్సింహరావు, హెచ్ఎంఎస్ నుంచి రియాజ్‌అహ్మద్, బీఎంఎస్ నుంచి లట్టి జగన్మోహన్‌లు సింగరేణి ప్రాంతం నుంచి జేబీసీ సీఐ సభ్యులుగా పాల్గొన్నారు. ఒప్పందం వివరాలను సీ ఐటీయూ నాయకుడు మంద నర్సింహారావు, ఏఐ టీయూసీ నాయకులు సీతారామయ్య 'ఆంధ్రజ్యోతి'కి వి వరించారు. ఎంఓయూ అనంతరం రానున్న సమావేశంలో పూర్తిస్థాయి ఒప్పందాన్ని చేసుకుంటారు. దీంతో ఎన్‌సీడబ్ల్యూఏ(నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్) పూర్తవుతుంది. 2016 జూలై 1 నుంచి దీనిని అమలు చేస్తారు. అమలు తేదీ త్వరలో ప్రకటిస్తారు.

● 30 శాతమైనా ఇవ్వాలని..

లాభాలను బట్టి జీతాల పెరుగుదల అంటూ 10 శాతం మాత్రమే వేతనాలు పెంచుతామని కోల్ ఇండియా, తదితర యాజమాన్యాలు ముందకు వచ్చాయి. కార్మిక సంఘాలు 50 శాతం పెంచాలని డిమాండ్ చేశాయి. దశాబ్దాలుగా బొగ్గు బావులు లాభాలు కొనసాగుతున్నందున కనీసం 30 శాతమైనా ఇవ్వాలని కోరాయి. చివరికి మూడు రోజుల చర్చల అనంతరం 21 శాతం జీతాలు పెరిగాయి. మొత్తానికి కేంద్రం బొగ్గు గని కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరును కార్మికులు నిరసిస్తున్నారని పేర్కొనవచ్చు. కనీసం రూ. 10 వేలు అయినా మినిమం గ్యారంటీ బెనిఫిట్ ఉంటుందని భావించారు. అది కాస్త రూ. 5 వేల పైచిలుకుకు రావడంతో కార్మికులు కొంత నిరుత్సాహంగా ఉన్నారు.

2016-17లో సింగరేణి నికరలాభం 395.38కోట్లు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : సింగరేణి సంస్థ 2016-17 ఆర్థిక సంవత్సరంలో 17853 కోట్ల మొత్తం టర్నోవర్‌తో 395.38 కోట్ల రూపాయల నికర లాభాలను ఆర్జించింది. సింగరేణి 541వ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం శనివారం సింగరేణి భవన్‌లో జరిగినట్లు ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో యాజమాన్యం తెలిపింది. 2016-17 సంవత్సరం వార్షిక లెక్కలకు ఆమోదం తెలిపిన తరువాత ఈ వివరాలను సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. సంస్థ గడిచిన ఆర్థిక సంవత్సరం టర్నోవర్ నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ ట్యాక్స్‌ల కింద రూ. 6056 కోట్ల రూపాయలు చెల్లించింది. కేంద్ర ప్రభుత్వానికి రూ. 2888 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 3168 కోట్లు చెల్లించింది. ట్యాక్స్‌ల చెల్లింపు అనంతరం నికర లాభాలు 395.38 కోట్ల రూపాయలుగా ఉంది. అలాగే 2016-17 ఆర్థిక సంవత్సరంలో కార్పోరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ కింద (సీఎస్ఆర్) రూ. 30 కోట్లు వెచ్చించిన అంశంపై కూడా బోర్డు ఆమోదం తెలిపింది. నికర టర్నోవర్‌ను 13,985 కోట్ల రూపాయలుగా సీఎండీ తెలిపారు. నూతనంగా మూడు కొత్త బావులను ప్రారంభించడానికి ఆర్థిక అనుమతులు లభించాయి.



బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ

బోర్డు సమావేశంలో ఆర్థిక అంచనాలకు ఆమోదం తెలిపారు. ఇందారం ఖని ఓపెన్‌కాస్టు (శ్రీరాంపూర్), కేటీకే ఓసీ - 2 (భూపాలపల్లి), శాంతిఖని లాంగ్‌వాల్(మందమర్రి)లకు సవరించబడిన బడ్జెట్ బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశానికి సీఎండీ శ్రీధర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ కార్యదర్శి అజయ్ మిశ్ర, కేంద్ర బొగ్గు శాఖ డైరెక్టర్ జేఎస్ బింద్ర, సింగరేణి డైరెక్టర్‌లు బీ బాస్కర్‌రావు(పీ ఆండ్ పీ), ఎస్ చంద్రశేఖర్(ఆపరేషన్స్), ఎస్ శంకర్(ఈ ఆండ్ ఎం), కంపెనీ కార్యధర్శి జీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'బదిలీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి'



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్: జేఎంఈటీ, బదిలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించేందుకు ఏఐటీయూసీ కృషి చేస్తోందని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, మైనింగ్ రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. శనివారం వారు శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గనిని సందర్శించి జేఎంఈటీ, బదిలీ వర్కర్ల సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. జేఎంఈటీలు అపాయింట్‌మెంట్ అయ్యే నాటికి సంబంధిత ఉద్యోగులు ఎవరైనా ఉన్నత చదవుల్లో ఉన్నట్లయితే చదువు కొనసాగించే విధంగా వారికి ఎన్‌ఓసీతో పాటు ఉన్నత డిగ్రీని యాజమాన్యం గుర్తించాలన్నారు. ట్రైనింగ్ పీరియడ్ రెండు సంవత్సరాలకు తగ్గిస్తూ వారికి బీగ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఆదివారం సాయత్రం నర్సయ్య భవన్‌లో జరిగే జేఎంఈటీ, బదిలీ వర్కర్ల సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి కిషన్‌రావు, మైనింగ్ ఇన్‌చార్జీ వేముల సారేందర్, గుడెల్లి నారాయణ, రామారావు, రవీందర్‌రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, నెరువట్ల మల్లేష్, కోడి వెంకటేశం, పెద్దన్న, సారయ్య, లింగయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

'అన్ని సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలి'

శ్రీరాంపూర్: ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని సంఘాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఆర్కె-5గనిలో కార్మికుల సమస్యలు తెలుసుకున్న అనంతరం మాట్లాడారు. కోడ్ ఆఫ్ డిసిప్లేన్ పేరుతో ఇతర సంఘాల గొంతును నొక్కి వేయడం, కార్మికులను కలుసుకోకుండా ఆంక్షలు పెట్టడం సరి కాదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మల్లేష్, బియ్యాని శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ కార్యదర్శి ప్రభాకర్, రాంచందర్, వీరయ్య, సంగ రాజయ్య పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్ ఆర్కెన్యూటెక్ కమిటీ

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కెన్యూటెక్ గని ఫిట్ సమావేశాన్ని శనివారం హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కెన్యూటెక్ గని కమిటీని ఎన్నుకున్నారు. కమిటి ఫిట్ కార్యదర్శిగా కే.అశోక్‌రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా బటారి శ్రీనివాస్, మైనింగ్ ఇన్‌చార్జిగా తిప్పని మల్లయ్య, అడ్వయిజర్‌గా బుచ్చయ్య, షిప్టు ఇన్‌చార్జీలుగా ఇందూర్, పైడయ్య, బుచ్చిలింగం, రాజనర్సు, అశోక్, ట్రెజరర్‌గా లచ్చన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కుమార్, రాజయ్య, భూమయ్య, రాజిరెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుతో రూ. 2.07 కోట్ల భారం

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) :

సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర కార్మిక శాఖ నిర్ణయించిన వేతనాలను చెల్లించడం వల్ల సంస్థకు ప్రతి నెల రూ. 2.07 కోట్లు అధనపు భారం పడనుంది. ఈ విషయాన్ని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ స్వయంగా వెల్లడించారు. మొత్తం 14,921 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రయోజనం కలగనుంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాలు రూ. 313.25 చెల్లిస్తుండగా కొత్త వేతనాల ప్రకారం రూ. 350 పెరగనున్నాయి. ప్రైవేటు సెక్యూరిటీగార్డులకు రూ. 330.64 చెల్లిస్తుండగా కొత్త వేతనాల ప్రకారం రూ. 494 చెల్లించనున్నారు. సెమీ స్కిల్డ్ కార్మికునికి రూ. 420, స్కిల్డ్ కార్మికునికి రూ. 506, హైస్కిల్డ్ కార్మికునికి రూ. 593 చెల్లిస్తారు. కాంట్రాక్ట్ కార్మికుల సం ఘం రాష్ట్ర అద్యక్షుడు సాయిబాబు, వేతనాలు పెంచినందు కు కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గోవర్ధన్ సెం ట్రల్ లేబర్ అధికారులు, డైరెక్టర్‌లకు దన్యవాదాలు తెలిపారు.

మద్యం.. చోద్యం..

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

మహారాష్ట్రకు గేట్‌వేగా ఉన్న కుమరం భీం జిల్లా అక్రమ మద్యం దందాకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. మహారాష్ట్రలో మద్య నిషేధం అమల్లో ఉండడం అక్రమ వ్యాపారానికి ఊతమిస్తోంది. ఫలితంగా సరిహద్దు గ్రామాలన్నీ అక్రమ మద్యం నిల్వ కేంద్రాలుగా మారాయి. షరా'మామూలు'గా ఎక్సైజ్ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో జిల్లాలోని రెండు రెవెన్యూ డివిజన్లలోనూ అక్రమ మద్యం దుకాణాలు అధికారులకు, వ్యాపారులకు కాసుల పంట పండిస్తున్నాయి. మరోవైపు పోలీసు యంత్రాంగం కూడా కొద్దిరోజులు హడావుడి చేసినా క్రమంగా వ్యాపారుల కొమ్ముకాస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.


జైనూర్‌లో బెల్టు షాపులు మద్యం బాటిళ్లను స్వాధీన పర్చుకున్న పోలీసులు(ఫైల్)

జిల్లాలోని మొత్తం 26 మద్యం దుకాణాలు, రెండు బార్ అండ్ రెస్టారెంట్‌ల ద్వారా ప్రతినెలా రూ.13కోట్ల నుంచి రూ.14.50 కోట్ల వరకు మద్యం వ్యాపారం జరుగుతోంది. జిల్లాలో ఉన్న 26 దుకాణాలే అయినా ఒక్కో దుకాణం పరిధిలో 30 నుంచి 40 బెల్టు షాపులు కొనసాగుతున్నాయి. ఇందులో 50 శాతానికి పైగా మద్యం కల్తీ అవుతుండగా, మిగతాది పొరుగు రాష్ట్రాలకు తరలుతోంది. ముఖ్యంగా కాగజ్‌నగర్ డివిజన్ ఈ అక్రమ వ్యాపారానికి అడ్డాగా మారింది. కొన్నాళ్ల క్రితం ఇంపోర్టెడ్ సరుకు రూపంలో ఇక్కడి చీప్‌లిక్కర్ మద్యాన్ని మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లకు పెద్దఎత్తున సరఫరా చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ గుర్తించింది. తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ బాధ్యులను పట్టుకోవడంలో తగిన శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలున్నాయి. అక్రమ మద్యాన్ని నిరోధించడానికి ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఉన్నట్లు కాగితాలపై చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు పనిచేసిన దాఖలా కనిపించడం లేదు. కేవలం నలుగురు సిబ్బందిని నియమించి నామమాత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి.

కాగజ్‌నగర్ టు మహారాష్ట్ర..

మహారాష్ట్ర గడ్చిరోలి, చంద్రాపూర్ జిల్లాల్లో మద్య నిషేధం అమల్లో ఉండడం ఇక్కడి మద్యం వ్యాపారులకు కాసుల పంట పండిస్తోంది. మహారాష్ట్ర సరిహద్దుగా ఉన్న సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రాంతం నుంచి రోజూ లక్షలాది రూపాయల తెలంగాణ మద్యం దొడ్డి దారిన సరిహద్దులు దాటుతోంది. అదే సమయంలో బెజ్జూరు, దహెగాం, కౌటాలల్లోని ప్రాణహిత నది పొడవునా వెలిసిన అక్రమ నాటుతయారీ కేంద్రాల నుంచి నిత్యం వేలాది లీటర్ల మద్యం దేశీదారు తరహాలో మహారాష్ట్రలో పారుతోంది. ఈ అక్రమ తతంగం వెనుక రాష్ట్రానికి చెందిన ఓ కీలక నాయకుడితో పాటు స్థానిక మద్యం వ్యాపారులు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ స్మగ్లింగ్ వ్యవహారంపై సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సైతం బాహాటంగా విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

జిల్లాలోని 15 మండలాలకు సగటున ప్రతినెలా రూ.14.50 కోట్ల మద్యం వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో దాదాపు ప్రతి దుకాణం ద్వారా నెలకు 20-25 లక్షల రూపాయల మేర వ్యాపారం జరుగుతుంటే, కాగజ్‌నగర్ ప్రాంతంలో మాత్రం 45-50 లక్షల రూపాయల అమ్మకాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఇందులో సగానికి సగం మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేసిన లిక్కర్ ద్వారానే సమకూరుతున్నట్లు అంచనా. ముఖ్యంగా మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాకు ఎక్కువగా సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది. కొంతకాలం క్రితం కాగజ్‌నగర్‌కు చెందిన కొంత మంది ముఠాగా ఏర్పడి తెలంగాణకు చెందిన ఐబీ బ్రాండ్ నేమ్ కలిగిన విలువైన మద్యం బాటిళ్లలోకి చీప్‌లిక్కర్‌లను కల్తీ చేసి మహారాష్ట్రకు తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. మద్యం తయారీకి ఉపయోగించే ఖాళీసీసాలు, మూతలు, వాటిని బిగించే యంత్రపరికరాలను స్వాధీనం చేసుకున్నారు.అప్పట్లో ఈ ఉదంతం జిల్లాలో సంచలనం సృష్టించింది. ప్రభుత్వం తమకు విధించిన లక్ష్యాలను అధిగమించేందుకు ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికీ అదేతరహాలో వ్యవహరిస్తుండడం మూలంగా మద్యం అక్రమంగా సరిహద్దులు దాటుతోందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కాగజ్‌నగర్‌కు చెందిన ఓ ముఠా ప్రాణహిత నది పొడవునా పలుచోట్ల నాటుసారా తయారీ కేంద్రాలను ఏర్పాటుచేసి వేలాది లీటర్ల నాటు సారాను సీసాల్లో నింపి మహారాష్ట్రకు సరఫరా చేస్తోంది. ఇటీవల దీనిపై విశ్వసనీయ సమాచారం అందడంతో ఎక్సైజ్ అధికారులు దాడి చేసి సుమారు 500 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం చేశారు. పది లీటర్ల శుద్ధి చేసిన మద్యం స్వాధీనం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

మరోవైపు గుడుంబా తయారీ మానివేసిన కుటుంబాలకు సంబంధించి 47మందికి రూ.96లక్షలు సహాయం చేసిన ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా వారిని మానిటరింగ్ చేస్తూ ఇతర తయారీదారులను విస్మరిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ లక్ష్యమట..

జిల్లాలోని రెండు డివిజన్ల పరిధిలో గల మొత్తం 26 మద్యం దుకాణాలు, రెండు బార్ల ద్వారా సగటున ఏడాదికి 4,08,000 బాక్సుల ఐఎంఎల్ మద్యం, 1,40,400 బాక్సుల బీర్ల విక్రయాలను ప్రభు త్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఇది నెలకు సగటున 33,957 బాక్సుల ఇండియన్ మేడ్ లిక్కర్, 11646 కార్టన్ల బీర్ల ద్వారా రూ.11,74,22,000 సగటు ఆదాయం సమకూరుతోంది. ఈ ఏడాది జనవరి నాటికి విక్రయాల పరిస్థితిని ఒక్క సారి పరిశీలిస్తే.. జనవరి 31 నాటికి 33,737 కార్టన్ల ఐఎంఎల్, 9,690కార్టన్ల బీర్లు మాత్రమే అమ్ముడైనట్లు ఎక్సైజ్ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాదితో పోల్చి చూస్తే మద్యం విక్రయాల్లో 220 కార్టన్ల ఐఎంఎల్, 1956 కార్టన్ల బీర్ల విక్రయాలు తగ్గుముఖంపట్టాయి. వాస్తవానికి గత అక్టోబర్, నవంబర్ నాటికే ఇందు లో గణనీయమైన విక్రయాలు నమోదైనట్లు చెబుతున్నారు. అందుకు కారణం లేకపోలేదు. పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని చంద్రాపూర్, గడ్చిరోలి జిల్లాలో మద్యం క్రయ, విక్రయాలపై నిషేధం ఉండడంతో వాటికి సరిహద్దున ఉన్న ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్ల నుంచి పెద్దఎత్తున మద్యం అక్కడికి దొడ్డి దారిన రవాణా అయ్యేది. ఇందుకు ఎక్సైజ్ అధికారుల అండదండలు కూడా పుష్కలంగా ఉండేవి. కానీ జిల్లా ఏర్పాటు తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో మద్యం అక్రమ సరఫరాకు సంబంధించి సిర్పూర్ ఎమ్మెల్యే కోనప్ప బాహాటంగానే ఎక్సైజ్ తీరును తప్పు పట్టారు. పోలీసుల వైఖరిని కూడా వేలెత్తి చూపడంతో ఒక్కసారిగా వారు సరిహద్దుల్లో పట్టుబిగించారు. దాంతో తెలంగాణ మద్యం మహారాష్ట్రకు తరలించడంలో వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ కారణంగానే మద్యంవిక్రయాల్లో తగ్గుదల నమోదు అయినట్లు భావిస్తున్నారు. గతంలో జిల్లాలో జరిగిన విక్రయాల్లో దాదాపు 80 శాతానికి పైగా మహారాష్ట్రకే తరలివెళ్లేదని మద్యం కొందరు వ్యాపారులు పేర్కొంటున్నారు.

ఊరూరా జోరుగా బెల్టుషాపులు..

యథేచ్ఛగా గుడుంబా విక్రయాలు

ఆసిఫాబాద్/కాగజ్‌నగర్/తిర్యాణి/బెజ్జూరు/కౌటాల : ఆసిఫాబాద్ మండలంలో బెల్టుషాపుల నిర్వహణ జోరుగా కొనసాగుతోంది. గుడుంబా, నాటుసారా తయారీ, విక్రయాలను అరికట్టేందుకు తయారీదారులకు ప్రభుత్వం రెండు లక్షల ఆర్థిక సహాయం పంపిణీ చేస్తోంది. 20 మందిని గుర్తించగా మొదటి దఫా కింద ఇద్దరిని ఎంపిక చేశారు. ఒకరికి మేకల యూనిట్, మరొకరికి ఆటోను పంపిణీ చేశారు. కాగజ్‌నగర్ ఎక్సైజ్ పరిధిలోని గుడుంబా, నాటుసారా తయారు, అమ్మకం మానేసినవారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ.2లక్షల యూనిట్లను మంజూరుచేశారు. కాగజ్‌నగర్ మండలంలో 8యూనిట్లు మంజూరు చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని నవ్‌గాంబస్తీ, బాలాజీనగర్, ఆశోక్‌కాలనీ, స్టేషన్‌ఏరియా, కాపువాడ, ఎల్‌బీ మార్కెట్‌తోపాటు పలు వార్డుల్లో బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. బెల్టుషాపులు, గుడుంబా నిర్మూలనలో భాగంగా తయారీదారులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించింది. గంభీరావుపేట గ్రామానికి రెండు యూనిట్లను పంపిణీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని లొద్దిగూడలో పలువురు గ్రామస్థులు కిడ్నీ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో మృత్యువాతపడ్డారు. గుడుంబా, నాటుసారా ఎక్కువగా తాగడం వల్లే కిడ్నీ సంబంధిత వ్యాధులతో మృతిచెందుతున్నట్లు వైద్య బృందాలు నిర్ధారించాయి. ఇటీవల బెజ్జూరు, పెంచికలపేట మండలాల్లో గుడుంబా, మద్యం అమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ తగ్గుముఖం పట్టడం లేదు. పెంచికలపేట మండల కేంద్రంతో పాటు చెడ్వాయి, ఎల్లూరు, కొత్తగూడ, పోతెపల్లి తదితర గ్రామాల్లో బెల్టుషాపులు అధికంగా కొనసాగుతున్నాయి. గతంలో కౌటాల మండలంలోని కన్నెపల్లిలో గుడుంబా సేవించి ఇద్దరు మృతిచెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుడుంబా తయారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ మద్యంతో ఎక్సైజ్ అధికారులు (ఫైల్)

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ చంపాలాల్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చంపాలాల్

ఆసిఫాబాద్ రూరల్: కోటి మొక్కల కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లక్ష్య సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చంపాలాల్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంపై శనివారం కలెక్టరేట్‌లో ఎంపీడీఓలు, ఏపీఓలు, తహసీల్దార్‌లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా జిలాలో 1.10 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటివరకు 62 లక్షల మొక్కలు నాటామన్నారు. ఆయా మండలాల అధికారులకు ఆయా శాఖల ద్వారా కేటాయించిన లక్ష్యాలను త్వరలో పూర్తిచేయాలని ఆదేశించారు. మొక్కలు నాటడంలో జిల్లా వెనుకబడి ఉందని, మొక్కలను నాటి జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. నర్సరీ నుంచి గ్రామపంచాయతీ వరకు మొక్కలను నాటాలన్నారు. హరితహారంలో భాగంగా ఈ నెల 23న జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి మొక్కలు నాటే దినోత్సవంగా కార్యక్రమం చేపడుతామని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే పాండ్ ప్లాంటేషన్ ద్వారా రైతుల పొలం గట్లపై టేకు చెట్లను నాటాలని, బ్లాక్ ప్లాంటేషన్‌లో ఒక ఎకరం పొలంలో 500 టేకు మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొక్కలు నాటే ప్రక్రియలో జిల్లా లక్ష్యంలో భాగంగా మూడు రోజుల్లో లక్ష్యాన్ని అధిగమించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నాటిన మొక్కలు పశువుల తినకుండా రక్షణగా కంచె ఏర్పాటు చేయాలన్నారు. నాటిన మొక్కల వివరాలను జియోటాగింగ్ చేయాలన్నారు. హరితవనాల ద్వారా సైట్ వైస్గా గ్రామాలలో స్వచ్ఛందంగా పని చేసేందుకు, నాటిన మొక్కలను సంరక్షించేందుకు తగిన వారిని ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ అశోక్‌కుమార్, డీఆర్‌డీఓ శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్, ఆర్డీవో కదం సురేష్, ఎంపీడీఓలు, తహసీల్దార్, ఏపీఓలు పాల్గొన్నారు.

జిల్లాలో ఓ మోస్తారు వర్షం


ఆసిఫాబాద్‌లో కురుస్తున్న వర్షం

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాలో శనివారం ఓ మోస్తారు వర్షం కురిసింది. జిల్లాలోని లింగాపూర్, చింతలమానేపల్లి మండలాలు మినహా మిగతా మండలాల్లో మోస్తారు వర్షం కురిసింది. ఆసిఫాబాద్‌లో 22.4మీ.మీ, జైనూర్‌లో 18.2మీ.మీ, సిర్పూర్(యూ)లో 20.2 మీ.మీ, తిర్యాణిలో 24.8 మీ.మీ, రెబ్బెనలో 11.6 మీ.మీ, కెరమెరిలో 8.2 మీ.మీ, వాంకిడిలో మీ.మీ, కాగజ్‌నగర్‌లో 4.6 మీ.మీ, సిర్పూర్(టి)లో 7.2 మీ.మీ, కౌటాలలో 9.2 మీ.మీ, బెజ్జూర్‌లో 30.2 మీ.మీ, దహెగాంలో 20.4 మీ.మీ వర్షం కురిసింది.

'చిన్నారులకు తప్పనిసరిగా టీకా వేయించాలి'

రెబ్బెన : చిన్నారులకు తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా టీకా వేయించాలని డీఎంహెచ్ఓ సుబ్బారాయుడు సూచించారు. శనివారం మండలంలోని నక్కలగూడ, ఇందిరనగర్, గంగాపూర్, గ్రామాలలో మీజిల్స్, రుబెల్ల టీకా వేస్తున్న పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట సంబంధిత వైద్యాధికారి డాక్టర్ నాగమణి, సూపర్‌వైజర్లు సంతోష్, భవాని, కమల్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.







యోగా విన్యాసాలు చేస్తున్న స్ఫూర్తి

'స్ఫూర్తి'దాయకం..

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణానికి చెందిన ఎనగందుల స్ఫూర్తి యోగాలో ప్రతిభ కనబరుస్తోంది. మంచిర్యాల జిల్లా 13వ బెటాలియన్‌లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో స్ఫూర్తి ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది. యోగాతో పాటు తైక్వాండోలోనూ స్ఫూర్తి తన ప్రతిభను చాటుకుంటోంది.



తల్లిదండ్రులతో స్ఫూర్తి

మంచిర్యాల పట్టణం చింతపండువాడకు చెందిన స్ఫూర్తి కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతోంది.

మంచిర్యాల పట్టణానికి చెందిన ఎనగందుల భీమేశ్-శోభారాణిల కూతురు స్ఫూర్తి. చిన్నప్పటినుంచే టీవీ ప్రోగ్రాంలను ఆసక్తిగా తిలకించేది. టీవీలో వచ్చిన విన్యాసాలను అచ్చంగా చేసేది. యోగాపై స్ఫూర్తికున్న ఆసక్తిని తండ్రి భీమేశ్ గమనించి యోగా గురువైన మెండ శ్రీనివాస్ వద్ద శిక్షణ ఇప్పించాడు. మంగళి వృత్తి చేసుకునే భీమేశ్ ఆర్థికంగా స్థోమత లేకపోయినా

- యోగాలో మంచిర్యాల చిన్నారి ప్రతిభ..
- జిల్లా స్థాయిలో గోల్డ్‌మెడల్
- రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం
- జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన 'స్ఫూర్తి'

కష్టపడి కూతురికి శిక్షణ ఇప్పించాడు. యోగా గురువుతో పాటు కార్మల్ పాఠశాల అధ్యాపకులు చిన్నారిని ప్రోత్సహించారు. మంచిర్యాల జిల్లా 13వ బెటాలియన్‌లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో స్ఫూర్తి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది.

● ఒలంపిక్ స్థాయికి ఎదగాలని ఉంది..

- ఎనగందుల స్ఫూర్తి, యోగా క్రీడాకారిణి

జిల్లా స్థాయిలో కాకుండా తైక్వాండో, యోగాలో అంత ర్జాతీయ స్థాయి, ఒలంపిక్ స్థాయిలో రాణించాలని ఉంది. పీవీ సింధూ, సానియా మిర్జా, పీటీ ఉషా, మిథాలి రాజ్‌లను ఆదర్శంగా తీ సుకున్నాను. అమ్మానాన్నలు, యోగా గురువులు, స్కూల్ టీచర్లు ప్రోత్సహించడం వల్లనే ఇవన్నీ సాధించగలి గాను.



యోగా రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతిని అందుకుంటున్న ఎనగందుల స్ఫూర్తి





ఉల్లిని తూకం వేస్తున్న రిటేల్ వ్యాపారి

ఘాటెక్కిన ఉల్లి

భైంసా: మార్కెట్‌లో ఉల్లి ధర ఘాటెక్కింది. కూరగాయల మాదిరిగానే ఉల్లి ధర అమాంతంగా రెట్టింపు స్థాయిని దాటిపోయింది. వారం రోజుల క్రితం రూ.8 నుంచి రూ.12ల మధ్య లభ్యమైన కిలో ఉల్లి ధర ఇప్పుడు ఏకంగా రూ.30లకు చేరుకుంది. నింగి నంటిన

- రూ.30కి చేరిన కిలో ధర
- తగ్గిన దిగుబడులతో ఇక్కట్లు
- మహారాష్ట్ర నుంచి అరకొరగా దిగుమతులు

నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలతో బెంబేలెత్తిపోతున్న వినియోగదారులు ఇప్పుడు అదే జాబితాలో ఉల్లి చేరడంతో విలవిల్లాడుతున్నారు. స్థానికంగా దిగుబడులు లేకపోవడం, మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుంటుండటం మూలంగానే ధర పెరిగిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల మూలంగా అక్కడ కూడా దిగుబడులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో ధర రెట్టింపు స్థాయిని దాటిందని, మరో వారం రోజుల్లో మరింతగా పెరిగే పరిస్థితులు ఉన్నాయని హోల్ సేల్ వ్యాపారులు పేర్కొంటున్నారు. ఉల్లి డిమాండ్ మేరకు సరఫరా లేకపోవడం మూలంగా సమస్య ఏర్పడుతోందని వారు తెలిపారు. గతంలో అనుకూలమైన వాతవరణం ఉండడంతో కిరాణ దుకాణాలు ఉల్లి సంచులతో నిల్వలతో కళకళలాడేవి. ప్రస్తుతం ఉల్లి కొరతతో దుకాణాల్లో ఉల్లి సంచుల నిల్వలు కూడా తగ్గాయి. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని సబ్సిడీపై ఉల్లిని అందించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.



ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

-నిజాం ఇందిరా, గృహిణి, భైంసా



తీవ్ర వర్షాభావ పరిస్థితుల మూలంగా ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. ఉపాధి లేకుండా పోతోంది. నగదు సమస్య నెలకొని ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఇక్కట్లను తొలగించేందుకు నింగినంటిన నిత్యావసర, కూరగాయల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. పెరిగిన ఉల్లి ధరతో కోయకుండానే కళ్లలో నీళ్లు వస్తున్నాయి.

సబ్సిడీపై ఉల్లిని అందించాలి


-రాణి చందులాల్, మున్సిపల్ కౌన్సిలర్, భైంసా



ప్రభుత్వమే ఉల్లిగడ్డను సబ్సిడీపై తీసుకుని ప్రజలకు అందించాలి. ఉల్లిగడ్డ మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.32 పలుకుతోంది. ఇది వరకు రూ.10లకే ఇచ్చేవారు. ప్రతి రోజు ఉల్లిగడ్డ లేనిదే కూరలు చేయలేం. ప్రభుత్వం గుర్తించి ఉల్లిగడ్డలు సబ్సిడీపై అందించాలి. రాష్ట్ర సర్కార్ మార్కెట్లో ఉల్లి కొరత నెలకొనకుండా చర్యలు తీసుకోవాలి.

డిమాండ్ మేర సరఫరా లేదు..

-షేక్ వహీద్, హోల్ సేల్ వ్యాపారి



దిగుబడులు అంతంత మాత్రంగానే ఉండటం మూలంగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న మేర ఉల్లి సరఫరా కావడం లేదు. ఈ కారణంగానే ఉల్లి ధర విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం సరకు రావడం తగ్గింది. పూర్తి స్థాయిలో సరుకు వస్తేనే మార్కెట్‌లో ఉల్లిగడ్డ ధర తగ్గుతుంది.



సౌండ్ స్పీకర్లు

కాస్త నిర్లక్ష్యం..

ప్రమాదాలకు ఆస్కారం..



భైంసాలోని నర్సింహనగర్ కాలనీలో సిద్ధం చేస్తున్న వినాయక మండపం

- వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని పోలీసుల సూచన
- విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తత అవసరం

వినాయక చవితి వేడుకలు ఐదు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. వేడుకల్లో సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలు వెల్లివిరియడానికి వినాయక మండలిలు సిద్ధమవుతున్నాయి. గత సంవత్సరం జిల్లాలో 2 వేల వరకు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ యేడాది గణనాథుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వేడుకల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఈ క్రమంలో వినాయక చవితి వేడుకల్లో భక్తితో పాటు మండపాల వద్ద భద్రత కూడా ముఖ్యం. అడుగడుగున ప్రమాదాలు పొంచి ఉంటాయి. ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా పాటించాలి. ❖ భైంసా



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

● మండపాల నిర్మాణంలో జాగ్రత్తలు

- ❖ మండపాల నిర్మాణాన్ని మండలిల సభ్యులు విశాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలి
- ❖ తడికెలు, గుడ్డలకు బదులుగా ఆస్‌బెస్టాస్ రేకులతో ఏర్పాటు చేసుకోవడం మంచిది. వీటి మూలంగా అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గుతుంది. వర్షానికి విగ్రహాలు తడుకుండా ఉంటాయి.
- ❖ రద్దీ అధికంగా ఉండే మండపాల వద్ద కాలనీవాసులు, భక్తులు దర్శించుకొని వెళ్లేలా ఏర్పాట్లు ఉండాలి.
- ❖ విద్యుత్ అవసరాల కోసం వినియోగించే పరికరాలు, తీగలు ఇతరత్రా వస్తువులన్నీ ఐఎస్ఐ మార్కు కలిగిన వాటినే వినియోగించాలి.
- ❖ దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి.



- ❖ వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసే దీపాల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి.
- ❖ మండపాల సమీపంలో పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలిండర్లను ఉంచరాదు.
- ❖ మండపాల వద్ద సరిపడా ఇసుక, నీరు,అగ్ని నిరోధక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి.
- ❖ పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, వైద్యాధికారి సెల్ నెంబర్లను ఉంచుకోవాలి.
- ❖ వినాయక మండపాల వద్ద రాత్రి సమయాల్లో పెద్ద శబ్దంతో మైకులు పెట్టి పరిసర ప్రాంత వాసులకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సి.

నిబంధనలు పాటించాలి..

-అందే రాములు, భైంసా డీఎస్పీ

వినాయక మండలిల సభ్యులు విగ్రహ ప్రతిష్ఠాపన ప్రక్రియలో పోలీసు శాఖ రూపొందించిన నిబంధనలను పాటించాలి. ముందుగా పట్టణ పోలీసు స్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలి. మండలిల నిర్వాహకులు, ప్రతినిధులు, ప్రధాన సభ్యులు వివరాలను పోలీసు స్టేషన్‌లో అందించాలి. విగ్రహాల పర్యవేక్షణ కోసం పట్టణాన్ని సెక్టార్లుగా విభజించి బందోబస్తు చేపడతాం. పర్వదిన వేడుకలు ప్రశాంత వాతవరణంలో జరిపేందుకు అన్ని వర్గాల ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలి.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్ లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రొయేషియాకు చెందిన రెండో సీడ్ డురకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

